


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 05-09-2023 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 47 సంచిక : 285 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## మహాత్మా గాంధీ చూపిన మార్గంలోనే ప్రపంచ శాంతి లక్ష్యాన్ని చేరుకునే అవకాశం

### 12 అడుగుల గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము



న్యూఢిల్లీ: జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఇవాళ రాజ్‌ఘాట్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. ఆ విగ్రహం 12 అడుగులు ఉంది. మహాత్మా గాంధీ చూపిన మార్గంలోనే ప్రపంచ శాంతి లక్ష్యాన్ని చేరుకునే అవకాశం ఉందని ఆమె అన్నారు. ఢిల్లీలో గాంధీ స్మారకం ఉన్న రాజ్‌ఘాట్‌కు సమీపంలోనే గాంధీ దర్శన్ ఉంది. ఆ మ్యూజియంలో ఇవాళ వివిధ రకాల ఫోజుల్లో ఉన్న గాంధీ విగ్రహాలను కూడా ముర్ము ప్రారంభించారు.

యావత్ ప్రపంచాన్ని గాంధీజీ ఓ కుటుంబంలా భావించారన్నారు. ప్రపంచవ్యాప్తంగా సోదరభావాన్ని, సహకారాన్ని, శాంతిని ఇండియా కాంక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు. జీ20 సమావేశాలకు హాజరవుతున్న నేతలు గాంధీ దర్శన్ విజిట్ చేసి, గాంధీజీ గురించి తెలుసుకుంటారని భావిస్తున్నట్లు ముర్ము తెలిపారు. గాంధీజీ ఓ వెలకట్టలేని బహుమతి అని, ఆయన పాటించిన ఆదర్శాలు, విలువలు ఈ ప్రపంచానికి మార్గదర్శకాలన్నారు. ఆఫ్రికా నేత నల్సన్ మండేలా, పౌరహక్కుల నేత మార్టిన్ లూథర్ కింగ్, మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా లాంటి వారు గాంధీ చూపిన అహింసా మార్గంలోనే నడిచారన్నారు.

## జీ 20 సదస్సు వేళ ఢిల్లీలో ఆంక్షలు




ఢిల్లీ : జీ 20 అధ్యక్ష బాధ్యతల్లో ఉన్న భారత్ శిఖరాగ్ర సదస్సు కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. భద్రతా ఏర్పాట్ల రీత్యా ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేస్తున్నందున సెప్టెంబర్ 8-10 తేదీల్లో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సేవలకు అనుమతిని నిషేధించినట్లు ఢిల్లీ పోలీసులు ప్రకటించారు. అయితే నగరంలో లాక్‌డౌన్ ఊహాగానాలను తోసిపుచ్చుతూ.. అత్యవసర సమయంలో హెల్ప్‌లైన్ డెస్క్ అందుబాటులో ఉంటుందని ఎవరూ లాక్‌డౌన్ ఉంటుందని భయందోళనలకు గురికావద్దని పోలీసులు తెలిపారు. జీ 20 సమావేశానికి హాజరయ్యే వీవీఐపీల భద్రత దృష్ట్యా వారు వెళ్లే మార్గాల్లో ఉన్న మెట్రో స్టేషన్ల గేట్లను మూసివేయాలని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్‌ను ప్రభుత్వం కోరింది. నగరంలో పటిష్టమైన ట్రాఫిక్ ఏర్పాట్లను కూడా ప్రకటించారు. సెప్టెంబరు 7వ తేదీ అర్ధరాత్రి నుంచి 10వ తేదీ అర్ధరాత్రి వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలవుతాయన్నారు. అంతేకాకుండా గురుగ్రామ్‌లోని పలు కంపెనీలకు వర్క్‌ఫ్రమ్ హోమ్‌ను (ఇంటి నుంచే పని) అమలు

తరువాయి 2లో..

## 'విశాఖలో చరిత్రలో క్రూయిజ్ టెర్మినల్ ఓ మైలురాయి'



విశాఖపట్నం, విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : విశాఖ పోర్టులో నూతనంగా నిర్మించిన క్రూయిస్ టెర్మినల్‌ను పోర్ట్‌లు షిప్పింగ్‌శాఖ కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీలు ఎంవీవీ సత్యనారాయణ, డాక్టర్ సత్యవతి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశాఖ మేయర్ హరివెంకట కుమారి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ.. విశాఖలో చరిత్రలో క్రూయిజ్ టెర్మినల్ ఒక మైలురాయి అని పేర్కొన్నారు. టూరిజం అభివృద్ధి చెందడానికి క్రూయిజ్ ఎంతోగానో దోహదం పడుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో పోర్టులు కీలక భూమిక పోషిస్తున్నాయన్నారు. త్వరలో విశాఖకు జాతీయ,అంతర్జాతీయ క్రూయిజ్‌లు రాబోతున్నాయని రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నర్సింహారావు అన్నారు. విశాఖ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పాత్ర విశేషమైనదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విశాఖ మరింత అభివృద్ధి చెందబోతుందని.. ఇందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు.

## యూఎస్ యూనివర్సిటీ అధికారులతో మంత్రి బొత్స భేటీ

### ఏపీతో కొలాబరేషన్‌పై చర్చలు



అట్లాంట: ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకించి అటవీ విశ్వ విద్యాలయం (ఫారెస్టు యూనివర్సిటీ) ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. అమెరికాలోని పర్యటిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ ఇక్కడి అలబామాలోని సుప్రసిద్ధ ఆబర్న్ యూనివర్సిటీ అధికారులతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విదేశీ విద్యా కో-ఆర్డినేటర్ డాక్టర్ కుమార్ అన్నవరపు.. మంత్రి బొత్సకు స్వాగతం పలికి ఆబర్న్ యూనివర్సిటీ అధికారులను పరిచయం చేశారు.

ఏపీ ప్రభుత్వంతో ఈ యూనివర్సిటీ కొలాబరేషన్ కొరకు ఆయన అధికారులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నత విద్యకు ఇస్తున్న ప్రాధాన్యం, విద్యా రంగంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పుల గురించి వివరించారు. ఉన్నత విద్యారంగాన్ని మరింత ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం దాదాపు 2600 ప్రొఫెసర్ ఖాళీలను భర్తీ చేయనున్నామని తెలిపారు.

పాఠశాల విద్య నుంచే ఆంగ్లమాధ్యమంలో బోధనకు ఏపీ ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు.

ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యల వల్ల సాధిస్తున్న ఫలితాల గురించి కూడా మంత్రి బొత్స అక్కడ యూనివర్సిటీల అధికారులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్టు యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని, ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఆబర్న్ యూనివర్సిటీ అధికారుల సహాయ సహకారాలు, సూచనలు తప్పకుండా తీసుకుంటామని తెలిపారు.

వ్యాక్సిన్ పరిశోధనలో సహకారం

వ్యాక్సిన్ల అభివృద్ధి పరిశోధన, కేస్ స్టడీస్ రంగాల్లో విశేషమైన కృషి చేసిన అట్లాంటాలోని సుప్రసిద్ధ ఎమరే యూనివర్సిటీ అధికారులు మాట్లాడుతూ వ్యాక్సిన్ పరిశోధనకు కేస్ స్టడీస్‌కు సంబంధించి ఏపీతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అమెరికాలోని సుప్రసిద్ధ యూనివర్సిటీలతో కొలబొరేషన్‌కు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని

తరువాయి 2లో..

## ఏపీలో కొత్త రిజిస్ట్రేషన్ విధానం..

అమరావతి: ఏపీలో సెప్టెంబర్ 1 నుండి కొత్త రిజిస్ట్రేషన్ విధానాన్ని అమల్లోకి తీసికొచ్చింది రాష్ట్ర ప్రభుత్వం. కొత్త సాఫ్ట్‌వేర్(కార్డ్ ప్రైమ్) వాలాను ఎక్కడా అభ్యంతరాలు తలెత్తలేదన్నారు స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రామకృష్ణ. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 23 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో మాత్రమే ఈ కొత్త సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నామని నెల రోజుల పాటు ప్రయోగాత్మకంగా అమలు చేసిన తర్వాతే కొత్త రిజిస్ట్రేషన్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చామని అయన తెలిపారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానంపై అవగాహన లేనివారే తప్పుడు ప్రచారం చేస్తున్నారని దయచేసి ఆ అపోహలను నమ్మవద్దని కోరారు. కొత్త విధానంలో ఫిజికల్ డాక్యుమెంట్లు ఇవ్వరని ఎవ్వరూ చెప్పలేదని దానిపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని పాత,కొత్త రెండు విధానాల్లోనూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ

తరువాయి 2లో..

## యువతలో సంప్రదాయ స్కిల్ డెవలప్‌మెంట్ చేస్తాం

### టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి



తిరుపతి: అలిపిరిలో ఎస్వీ శిల్ప కళాశాలలో మూడు రోజుల పాటు జరిగే వర్క్ షాప్‌ను టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వర్క్ షాప్‌తో పాటు స్టాల్స్‌ను ప్రారంభించి మాట్లాడారు. యువతలో సంప్రదాయ స్కిల్ డెవలప్‌మెంట్ చేస్తామని తెలిపారు. మానవ నాగరిక జీవనంలో 30 వేల

తరువాయి 2లో..

## ఓటరు జాబితా క్రమబద్ధీకరణ పారదర్శకంగా పూర్తిచేయాలి

### రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా




విశాఖపట్నం **(విజయభాను న్యూస్)** : ఓటర్ లిస్ట్ లో మార్పులు చేర్పులను నిబంధనల మేరకు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ఎన్నికల అధికారి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విశాఖపట్నం జిల్లాలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా ఏ.మల్లికార్జున., జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఓటర్ జాబితా నందు మార్పులు చేర్పులకు సంబంధించి ఫారం 6, 7, 8 ప్రకారం ఖచ్చితమైన జాబితాను తయారు చేయాలన్నారు. ఇంటింటి వెరిఫికేషన్ ద్వారా తీసుకున్న అప్లికేషన్లను ఈ నెల 25వ తేది నాటికి ఓటరు జాబితాలో చేరేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు సంబంధించి ఆన్లైన్ లో అప్లోడ్ నిర్వహించేందుకు పత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్వో ఎస్ శ్రీనివాసమూర్తి , ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఎస్డీసీలు , ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# అరుదైన గౌరవం దక్కించుకున్న శ్రీ విజయ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి




రాజాం (విజయభాను న్యూస్) : పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ డివిజన్ కేంద్రంలోని శ్రీ విజయ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి అరుదైన గౌరవం దక్కించుకుంది. జిల్లాలో మొట్ట మొదటిగా మన శ్రీవిజయ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రి నందు టీకేఆర్( టోటల్ ని రీప్లేస్ మెంట్) సర్జరీ విజయవంతం చేసినట్లు ఆస్పత్రి వర్గాలు సోమవారం వెల్లడించాయి. మీడియా సమావేశం నిర్వహించిన ఆస్పత్రి ఎండీ పద్మావతి మాట్లాడుతూ ఆస్పత్రి ప్రారంభించిన అనతికాలంలోనే 200 కు పైగా ఆర్థో ఆపరేషన్స్ సక్సెస్ పుల్ గా చేసామని అన్నారు. ఆరోగ్యశ్రీ ,ఆరోగ్యరక్షాతో పాటు, ప్రభుత్వ ఉద్యోగులు,జర్నలిస్ట్ ల హెల్త్ స్కీమ్ ఆపరేషన్లు కూడా ఇక్కడ చేశామని వివరించారు. ఎంప్లాయి హెల్త్ స్కీమ్(ఈహెచ్ఎస్), వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ (డబ్ల్యూహెచ్ ఎస్) వంటి సేవలు కూడా ఆసుపత్రికు వచ్చాయని వెల్లడించారు. ఇక్కడి ప్రభుత్వ ఉద్యోగులు,జర్నలిస్ట్ లు వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెల్లకుండా అదునాతన పరికరాలతో అనుభవజ్ఞులైన వైద్యాదికారులతో మన ఆసుపత్రిలో వైద్యం అందించబడుతుందన్నారు. పేద ప్రజలకు ఆరోగ్య శ్రీ వైద్యం నిమిత్తం సమీప గ్రామాల ప్రజలంతా మన ఆసుపత్రిను వినియోగించుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రిలోని పలువురు స్పెషలిస్ట్ వైద్యులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన శిష్టకరణ సంఘం



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణంలో మెంతిపేట కాలనీలో రాజాం ప్రాంతీయ శిష్టకరణ సంక్షేమ సంఘం మొక్కలునాటే కార్యక్రమం చేపట్టింది. కమ్యూనిటీ బిల్డింగ్ ఆవరణలో మొక్కలు నాటి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు పక్కి వాసు, కార్యదర్శి కుప్పిలి రమేష్, వైస్ ప్రెసిడెంట్ కల్లేపల్లి శ్రీనివాసరావు, ఉరిటి జగదీశ్వరరావులు, ట్రెజరర్ బలివాడ నాగేశ్వరరావు, కొండవలస మధుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.

# రాజాంలో అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు



రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణంతో పాటు నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు అన్నారు. సోమవారం రాజాంలో వైఎస్ఆర్ సీపీ కార్యాలయం వద్ద విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజాం రహదారుల విస్తరణ అభివృద్ధి పనులతో పాటు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో మౌళికవసతులు కల్పన కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. మంత్రి బొత్స సత్యన్నారాయణ, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుల చొరవతో రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు పెద్ద ఎత్తున నిధులు విడుదలచేయిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్లు లావేటి రాజగోపాలనాయుడు, కరణం సుదర్శనరావులు, రాజాం జెడ్పీటీసీ బండి నర్సింహులు, పీఏసీఎస్ అధ్యక్షులు వాకముల్ల చిన్నంనాయుడు, తోట తిరుమలరావు, నల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# 14 సెంట్ల ఖాళీ స్థలం నకు బహిరంగ వేలం పాట



భీమునిపట్నం : విజయభాను న్యూస్ స్థానిక చిన్న బజార్ లో నున్న గంధం రామస్వామి సత్రం వారి హక్కుభక్తంలో టీఎస్ నెంబర్ 144 లో ఎల్ షేప్ లో ఉన్న 14 సెంట్లు ఖాళీ స్థలంకు జిల్లా దేవాదాయశాఖ అధికారిణి కె.శిరీష ఆధ్వర్యంలో సోమవారం టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ బహిరంగ వేలం పాటలో భీమిలి కి చెందిన గిడుతూరి వెంకట సుజాత నేటి నుండి 11 సంవత్సరాల కాలం నకు లైసెన్స్ హక్కు కు నెల ఒక్కింటికి 25వేల 600 రూపాయలు చెల్లించుటకు అంగీకరిస్తూ హెచ్చుపాట పాడుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్రం కార్యనిర్వహణాధికారి బొంగరాల మురళీమోహన్, తనిఖీదారు బి.వసంత కుమార్ ఇతర దేవాలయాల అధికారులు కీర్తి శ్రీనివాసరావు , రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# టూ వీలర్ బ్యాటరీ ఫైర్ తృటిలో తప్పిన భారీ ప్రమాదం




సింహాచలం : సింహాచలం దరి అప్పన్నపాలెంలో వర్షిణీ అపార్ట్మెంట్స్ లో భారీ ప్రమాదం తృటిలో తృటిలో తప్పింది 5వ ఫ్లోర్ లో నివాసం ఉంటున్న సిరిపురపు లక్ష్మి ఈ ప్లూటో బైక్ రిమూవబుల్ బ్యాటరీ ఇంట్లో ఛార్జింగ్ ఫుల్ అయిన తరువాత అడాప్టర్ తీసేసిన గంట తరువాత బ్యాటరీ దానంతట అది ఫైర్ అయ్యి ఇంట్లో మంటలు చెలరేగి ఇల్లంతా పొగ వ్యాపించటం తో ఇంట్లో వాళ్ళందరూ తలుపులు తీసి బయటకు వెళ్ళేపరిస్థితి లేకపోవడంతో పక్క ప్లాట్స్ వాళ్ళు వచ్చి తలుపులు బద్దలుకొట్టి అందరిని రక్షించారు బ్యాటరీ పక్కన కర్టెన్లు ఫర్నిచర్ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది అని బాధితులు వాపోయారు

# చిట్టి వలస జ్యూట్ మిల్ కార్మికుల సమస్య పై త్వరలో చలో విజయవాడ

భీమునిపట్నం : విజయభాను న్యూస్ సిజెఎం కాంగ్రెస్ కార్మిక సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షులు జె.వి కైలాస్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కైలాస్ రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 21 న జెసిల్ దగ్గర ఆఫీసులో పిఎఫ్ అధికారులతో చర్చించిన విషయాలను తెలియజేసారు. 274 మంది కార్మికుల పిఎఫ్ కు అప్లికేష న్లు పెట్టుకున్న కార్మికుల పిఎఫ్ సొమ్ము ను వెంటనే విడుదల చేయాలని అడగడంతో పిఎఫ్ అధికారులు స్పందిస్తూ యాజమాన్యం నుండి 7 పాయింట్లతో వివరాలు ఇవ్వాలని పిఎఫ్ ట్రస్ట్ బోర్డుకులెటర్ పంపామని చెప్పారనీ అన్నారు. ఆ విషయం రామ్ కుమార్ ను అడగడంతో రామ్ కుమార్ త్వరలోనే పంపిస్తామని వివరించారు. తరువాత నూతన బదిలీల సమస్య గురించి పిఎఫ్ పట్టి 10సం "రాలు సర్వీసు లేనటువంటి కార్మికులు ఏదైనా కంపెనీలో జాయిన్ అయినట్లు అయితే ఇక్కడ పిఎఫ్ కు, ఆ కంపెనీ పిఎఫ్ ను లింకు చేసుకుంటే పెన్షన్ కు అర్హులు అవుతార న్నారనీ, లేదనుకున్న వారికి టెన్ సి ఫారం పెట్టుకుంటే పిఎఫ్ ట్రస్ట్ బోర్డులో డబ్బులు , పిఎఫ్ ఆఫీసులో డబ్బులు కూడా వచ్చేస్తాయని వివరించారు. మారుపేరుల కార్మికుల సమస్యలపై చలో విజయవాడ వెళ్లేందుకు కార్మిక సంఘాల నాయకులు, మారుపేర్ల కార్మికుల తో సిద్ధమవ్వాలని అన్నారు.

10 డి పారాలపై యాజమాన్యం ప్రతినిధి లలిత్ మోహన్ తో సంతకాలు చేయించి వెంటనే పిఎఫ్ ఆఫీసుకు పంపించే ఏర్పాట్లు చేయాలని రామ్ కుమార్ కు తెలిపారు. కైలాస్ రెడ్డి, కార్మిక సంఘాల నాయకులు ఈ సమస్యను వెంటనే పరిస్కారం చేయాలని డిమాండ్ చేశారు. చిట్టి వలస జ్యూట్ మిల్ యాజమాన్యం వారు కార్మికులకు రావలసిన పెండింగ్ బకాయిలను త్వరగా చెల్లించాలని, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు ఎం. ఆదినారాయణ రెడ్డి, దల్లి అప్పలరెడ్డి, గొండేలా అప్పారావు, సి.హెచ్ ఆది, ఎస్. ఈశ్వర్ రావు, గిడిజాలరమణ గోలగాని రాము,బోర రామారావు టి. కూర్మా రావు, కొల్లి ఎర్రయ్య రెడ్డి, కర్రోతు వాసు, ఎఐటియుసి నాయకులు కానూరు రాంబాబు,టిఎన్టియుసి నాయకులుఎం. దేవుళ్ళు, ఎన్. రామారావు తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానం

భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలి పరిధి గ్రామ సచివాలయంలో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టులకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎమ్డీఓ పి. వెంకట రమణ ఒక ప్రకటనలో తెలిపారు. భీమిలి మండలం లో పెదనాగమయ్యపాలెం లో 3, మూలకుద్దులో 1, తాటితూరు లో 1 చొప్పున పోస్టులుఖాళీగా ఉన్నాయనీ తెలిపారు. 18 నుంచి 35 లోపు ఉన్న 10 వ తరగతి పాసయిన యువతీయువకులు అర్హులనీ చెప్పారు. ధరఖాస్తులు చేసుకోవాలను కునేవారు ఈనెల 5 నుంచి 7 వ తేదీ లోపు నివాసం,కుల ,విద్యార్హత ధృవీకరణ పత్రాల జెరాక్స్ లను https://gramawardsachivalayam.ap.gov.in/GSWS/HOme/main ద్వారా ఆన్లైన్ లో ధరఖాస్తులు అందజేయాలనీ చెప్పారు. అయితే ఈనెల 8 న ధరఖాస్తుల పరిశీలన,11న ఇంటర్వ్యూ,12 న ఎంపికయ్యే వాలంటీర్ లకు ఇంటిమేషన్ లెటర్స్,13 న పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వబడుననీ చెప్పారు.

# 5 గురు పేకాట రాయుళ్ళు అరెస్టు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ ఆరుబయట పేకాట ఆడుతున్న 5 గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు భీమిలి ఎస్.ఐ భరత్ కుమార్ రాజు తెలిపారు. వివరాలిలాఉన్నాయి. భీమిలి,కృష్ణా కాలనీ ,యోగా విలేజ్ దగ్గర కొండపై ఆరుబయట చెట్టు కింద పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయసమాచారం మేరకు ఆదివారం భీమిలి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ భరత్ కుమార్ రాజు,సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బి.వి రమణ,కానిస్టేబుల్ కనకరాజు,గణేష్,అప్పారావు లతో ఘటన స్థలానికి చేరుకున్నారు. అక్కడ చెట్టు కింద 5 గురు పేకాట ఆడుతుండడంతో వారివద్ద ఉన్న రూ. 16,660, 52 పేక ముక్కలను కూడా స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు భరత్ కుమార్ రాజు తెలిపారు.

# జీ 20 సదస్సు వేళ దిల్లీలో ఆంక్షలు

చేయాలని సూచించారు. ఇప్పటికే దేశ రాజధానిలో ప్రభుత్వం సెలవులను ప్రకటించింది. అలాగే సదస్సు దృష్ట్యా నగరంలో ఈ రెండు రోజులు అన్ని మార్కెట్లు, దుకాణాలు, పాఠశాలలు, బ్యాంకులు, మద్యం దుకాణాలు మూసివేయాలి. వాణిజ్య సంస్థల యజమానులు తమ ఉద్యోగులకు, కార్మికులకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని ఆదేశించింది.

ఇప్పటికే దిల్లీ అంతటా హై అలర్ట్ మొదలైంది. దేశాధినేతలకు ఆతిథ్యం ఇస్తున్నందున లక్ష మందికి పైగా భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు.

# యూఎస్ యూనివర్సిటీ అధికారులతో మంత్రి బొత్స భేటీ

మంత్రి బొత్స తెలిపారు.

ప్రొఫెసర్ అమరాతో భేటీ

అమెరికాలో వ్యాక్సిన్ గురుగా సుప్రసిద్ధులైన ఎమరే యూనివర్సిటీ ప్రొఫెసర్ రామారావు అమరాతో మంత్రి బొత్స భేటీ అయ్యారు. ఈ భేటీలో ఏపీలో వ్యాక్సిన్ అభివృద్ధికి గల సాధ్యాసాధ్యాల గురించి మంత్రి చర్చించారు. ఈ పర్యటనలో ఆబర్న్ యూనివర్సిటీ ప్రొఫెసర్ అలవలపాటి జానకీరామిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అమెరికా రెప్రజెంటేటివ్ రత్నాకర్ పండుగల తదితరులు పాల్గొన్నారు.

# యువతలో సంప్రదాయ స్కిల్ డెవలప్‌మెంట్ చేస్తాం

సంవత్సరాల క్రితం శిల్పకళ ప్రారంభమైందని చెప్పారు. చరిత్రకు ఆధారం శిల్పాలు అన్నారు. ప్రధానంగా శిల్ప కళాశాలలో యువతలో నైపుణ్యత పెంచడమే లక్ష్యమని పేర్కొన్నారు. డెలిగేట్స్‌తో వర్క్ షాప్ ద్వారా మెలుకువలు నేర్చుకోగలుగుతున్నామని తెలిపారు. కలంకారీని రాష్ట్ర కళగా ప్రకటించేలా ముఖ్యమంత్రిని ఒప్పిస్తానని భూమన వెల్లడిచారు.

# ఏపీలో కొత్త రిజిస్ట్రేషన్ విధానం..

కొనసాగిస్తామని ఈ సిస్టమ్ మీద అవగాహన లేనివారే దీనిని జిరాక్స్ కాపీలంటూ ప్రచారం చేస్తున్నారని వివరించారు. అలాంటివారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మూడు రోజులుగా సాగుతోన్న రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మొత్తం 700 రిజిస్ట్రేషన్లు చేస్తే అన్నిటినీ ఫిజికల్ డాక్యుమెంట్లతోనే చేశామని.. కొత్త రిజిస్ట్రేషన్ విధానాన్ని ఆప్షనల్‌గా మాత్రమే అమలు చేస్తున్నామని తెలిపారు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రామకృష్ణ

# గిరిజన నిరుద్యోగుల ఆశలపై వైసీపీ సర్కార్ నీళ్లు : డాక్టర్ రామకృష్ణ



అనంతగిరి విజయభాను న్యూస్ : గిరిజన ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తారని సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న గిరిజన నిరుద్యోగుల ఆశలపై వైసీపీ ప్రభుత్వం నీళ్లు చల్లిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఖాళీగా ఉన్న పోస్టులను వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో సర్దుబాటు చేస్తుండడంతో ఇకపై కొత్త నియామకాలు చేపట్టే అవకాశాలులి లేవని చెప్పకనే చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాధారణంగా నిర్వహించే డీఎస్సీ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతరుల వర్గాల టీచర్ పోస్టులను భర్తీ చేస్తుంది. వీటిలో గిరిజనులకు ఏడు శాతం మాత్రమే రిజర్వేషన్ వుంది. అయితే గిరిజన ప్రాంతంలో బీఎడ్, డీఎడ్ పూర్తిచేసిన అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా(గిరిజన) డీఎస్సీనిలి నిర్వహించి, అన్ని పోస్టులను గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేస్తుంది. 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక డీఎస్సీ ద్వారా 640 పోస్టులను భర్తీ చేస్తామని జీవో నంబరు 233ను జారీ చేసింది.

కానీ అమలుకు నోచుకోలేదు.

దీంతో గిరిజన నిరుద్యోగులు, స్పెషల్ డీఎస్‌సీ సాధన సమితి, (టి. శ్రీను బాబు) విద్యార్థి, గిరిజన సంఘాలు (ఆదివాసీ జేఏసీ-ఆర్కె) గతంలో ఆందోళనలు చేశారు. అయినా ఫలితం లేకపోయింది . తరువాత 2015లో అప్పటి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రులు గిరిజన అభ్యర్థుల కోసం లిప్రత్యేక డీఎస్సీలి నిర్వహిస్తామని ప్రకటించారు. కానీ ఏళ్ల పాటు నోటిఫికేషన్ వెలువడలేదు. తరువాత 2019 ఫిబ్రవరిలో 611 పోస్టుల భర్తీకి తెలుగుదేశం ప్రభుత్వం జీవో నంబరు 10ని జారీ చేసింది. మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో రావడంతో ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడలేదు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం, గిరిజన లిప్రత్యేక డీఎస్సీని పూర్తిగా పక్కన పెట్టేసిందిలి . గతంలో కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు జారీ చేసిన జీవోల ప్రకారం లిప్రత్యేక డీఎస్సీకిలి నోటిఫికేషన్ జారీ చేసి, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని గిరిజన నిరుద్యోగ అభ్యర్థులు పలుమార్లు ఆందోళనలు చేశారు. ప్రస్తుతం ఏజెన్సీ వ్యాప్తంగా గిరిజన సంక్షేమ విద్యాశాఖ పరిధిలో ఉన్న పాఠశాలల్లో 650, మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో 373 కలిపి మొత్తం 1,023 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిల్లో సగం పోస్టులు భర్తీ చేసినా చాలు అన్నట్టుగా వుంది గిరిజన అభ్యర్థుల పరిస్థితి.

జాబ్ క్యాలెండర్ ఏదీ? : ఆర్కే

తమ ప్రభుత్వం ప్రతి ఏడాది జనవరి నెలలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి, ఏడాదంతా ఉద్యోగాల భర్తీకి చర్యలు చేపడుతుందని వైసీపీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో సీఎం వైఎస్.జగన్మోహనరెడ్డి ప్రకటించారు.

దీంతో గిరిజన నిరుద్యోగులు ఎంతో ఆశపడ్డారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లయినప్పటికీ ఒక స్పెషల్ డీఎస్సీని కూడా ప్రకటించలేదు.

ఇతర ఉద్యోగాల భర్తీ పరిస్థితి ఇలాగే వుంది. ప్రభుత్వ తీరుపై గిరిజన నిరుద్యోగులు గుర్రుగాలి వున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం.. కొత్తగా టీచర్ పోస్టులను లిభర్తీ చేసే ఉద్దేశం లేనట్టు చెప్పకనే చెబుతున్నదిలి .

ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్‌పై ఆశలు వదులుకోవాల్సిందేనా అని గిరిజన నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి -సిపియం

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సిపిఎం సమరభేరి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు అనకాపల్లి రింగ్ రోడ్డు నుండి నెహ్రూచౌక్ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం గారు మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం కోరలు చాస్తోందని దానిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయన్నారు. మోడీ 2014 ఎన్నికల సందర్భంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కారు. కానీ ఆచరణలో సంవత్సరానికి కనీసం రెండు లక్షల ఉద్యోగాలు కూడా కల్పించలేకపోవడం సిగ్గుచేటు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఒక కోటి యాభై లక్షల మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు, పేదలకు ఉపాధి కల్పిస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వామపక్షాల కృషివలనే సాధించుకున్నాం. ఈ పథకానికి నిధులు క్రమేపి తగ్గించి ఎత్తేయాలని చూస్తున్నది. మతోన్మాద మోడీ ప్రభుత్వానికి అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ల, బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలు తప్ప దేశ ప్రజల కష్టాలు పట్టడంలేదు. ఫ్యాక్టరీలు మూత వలన కార్మికులు ఉద్యోగాలు కోల్పోతున్నారు.

# “జగనన్న కు చెబుదాం”కు 91 వినతులు

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : “జగనన్నకు చెబుదాం”కు 91 ఆర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో “జగనన్నకు చెబుదాం(స్పందన)” కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ “జగనన్న కు చెబుదాం” లో మొత్తం 91 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో రెండవ జోన్ కు 14, మూడువ జోన్ కు 19, నాల్గవ జోన్ కు 6, ఐదవ జోన్ కు 12, ఆరువ జోనుకు 14, ఎడవ జోన్ కు 1, ఎనిమిదివ జోన్ కు 7, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 18 ఫిర్యాదులు, మొత్తం 91 ఫిర్యాదులు



వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన అక్కౌంట్స్ కు 6, రెవెన్యూ కు 9, పబ్లిక్ హెల్త్ కు 8, టౌన్ ప్లానింగ్ కు 38, ఇంజినీరింగ్ కు 18, హార్టికల్చర్ కు 2, యుసిడి కు 10 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న “జగనన్న కు చెబుదాం” కార్యక్రమంలో ప్రజల



నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., తరువాత వారం వచ్చే “జగనన్న కు చెబుదాం” కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, సిసిపి సునీత, సిఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, డిసిపి నరేంద్ర రెడ్డి, కార్యదర్శి పి నల్లనయ్య, డిసి(రెవెన్యు) ఫణిరామ్, డిడి(హార్టికల్చర్) దామోదర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రావు, ఎఫ్.ఎ ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్య కళ, పర్యవేక్షక ఇంజినీర్లు సత్యనారాయణ రాజు, వినయ్ కుమార్, కృష్ణారావు, రామ్మోహన్ రావు, శ్యాంసన్ రాజు, డిపిఓ చక్రధర్, డిఇఓ శ్రీనివాసు, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక దశలో గుర్తిస్తే వైరస్ ల వ్యాప్తి పై దేశాలకు నియంత్రణ

## ఐ.పి.హెచ్.ఎ. సమావేశాలలోఎ.హెచ్.ఓ. డిప్యూటీ డైరక్టర్




సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** కరోనా వైరస్ ల వ్యాప్తి ఒకదేశం నుంచి మరో దేశానికి విస్తరించకుండా ఉండాలంటే ప్రాథమిక దశలోనే గుర్తించి అంతర్జాతీయ ఆరోగ్య నియంత్రణ సూత్రాలను విధిగా అమలు చేయాలని భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అనుబంధ విభాగం ఏర్ పోర్ట్ హెల్త్ ఆర్గనైజేషన్ అధిపతి డాక్టర్. ఎమ్.అనురాధ పేర్కొన్నారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్( జిమ్సర్) సామాజిక వైద్యవిభాగం ఆతిధ్యంలో ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ 28వ వార్షిక సమావేశాలలో రెండవరోజైన ఆదివారం ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ రూపొందించిన అంతర్జాతీయ ఆరోగ్య నియంత్రణలను పూర్తి స్థాయిలో కేవలం 64 దేశాలు మాత్రమే అమలు చేస్తున్నాయన్నారు. భవిష్యత్తులో వైరస్ ల వల్ల ప్రాణ నష్టం, ఆర్థిక నష్టం జరగకుండా ఉండాలంటే వైద్య ఆరోగ్య రంగంలో ప్రపంచ దేశాల మధ్య సహకారం, సామాజిక వైద్య నిపుణుల అప్రమత్తత అవసరమన్నారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యు. హెచ్.ఓ.) టి.బి.నియంత్రణ ప్రాజెక్టు సాంకేతిక సలహాదారు డాక్టర్ ఎమ్.విజ్ఞేష్ మాట్లాడుతూ 2025 నాటికి దేశంలో టి.బి.వ్యాధిని పూర్తిగా నియంత్రించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. పంచాయతీల మధ్య పోటీ ద్వారా టి.బి.లేని ఆరోగ్య గ్రామాలను అభివృద్ధి చేయవచ్చునన్నారు.

జాతీయ స్థాయి వ్యాధుల నియంత్రణ విభాగం వన్ హెల్త్ ప్రాజెక్టు డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ అజిత్ డి.షెవ్వాలే మాట్లాడుతూ పాము కాటు కు గురై మరణిస్తున్న వారిసంఖ్య దేశంలో అధికమని ముఖ్యంగా ఆంధ్ర, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహరాష్ట్ర, పశ్చిమ బెంగాల్ లలో ఏటా ,48 వేలకు పైగా కేసులు నమోదు అవుతున్నాయన్నారు. ఈ కారణంగా ప్రభుత్వ పాము కాటు మందు ఎ.ఎస్.వి.ఎస్. ను అత్యవసర ఔషధాల జాబితాలో చేర్చడంతో పాటు ప్రత్యేక జాతీయ విధానం రూపొందించామని తెలిపారు.

కార్యక్రమంలో జిమ్సర్ డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ, సమావేశాల నిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎన్.జి.నాగమణి, సంయుక్త కారదర్శి డాక్టర్ జి.చైతన్య, ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ అప్పలనాయుడు, కార్యదర్శి పి.జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో కాలుష్య నియంత్రణకు సహకరించండి

## విద్యుత్ వాహనంలో మేయర్, సైకిల్ పై కమిషనర్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** - వారంలో ఒక రోజు కాలుష్య నియంత్రణకు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం జివిఎంసి కాలుష్య నియంత్రణలో భాగంగా ప్రతీ సోమవారం తమ సొంత వాహనాలను వదిలి ప్రజా రవాణా వ్యవస్థ, సైకిల్, విద్యుత్ వాహనాలను ఉపయోగించాలన్న నిర్ణయం మేరకు నగర మేయర్ విద్యుత్ వాహనలోను, జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ సైకిల్ పై ప్రదాన కార్యాలయానికి చేరుకొని వారి వారి విధులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ నగరంలో వాయు, శబ్ద కాలుష్యం ఢిల్లీ తరహాలో పెరిగిపోతుందని వాటిని నియంత్రిచేందుకు ప్రతిఏ ఒక్కరూ కృషి చేయాలన్నారు. సాధ్యమైనంత వరకు నగర ప్రజలు, విద్య సంస్థలు, వ్యాపార సంస్థలు ప్ర జరవనా వ్యవస్థను ఉపయోగించి జివిఎంసి చేస్తున్న ప్రయత్నానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# బీసీలకు అసెంబ్లీ ఎన్నికల్లో 50శాతం సీట్లు కేటాయించాలి

## - ఎంపీ కృష్ణయ్యను కోరిన డబ్బీరు కుమారస్వామి



విశాఖపట్నం, రానున్న ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు 50శాతం సీట్లు కేటాయించాలని, ఈ విషయంపై సిఎంతో ప్రత్యేకంగా చర్చించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, వైసీపీ రాజ్యసభ్య సభ్యులు ఆర్.కృష్ణయ్యను పలువురు బీసీ నేతలు కోరారు. సోమవారం హైదరాబాద్ విద్యానగర్ బిసి భవన్ లో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యను జాతీయ బిసి సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్షులు డబ్బీరు కుమారస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు. అదే విధంగా అన్ని జిల్లాలో బీసీల ఐక్యతగా ఉండేలా అన్ని సంఘాలను మరింత బలోపేతం చేయాలన్నారు.అక్టోబర్ నెలలో విశాఖలో భారీ ఎత్తున యువజన,విద్యార్థుల ఆధ్వర్యంలో బీసీ గర్జన కార్యక్రమం నిర్వహించే విషయంపై కృష్ణయ్యకు తెలియజేశారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి ఆయా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు లద్దిక మల్లేష్, రాష్ట్ర కార్యదర్శి వారణాసి అన్నాజి రావు, యువజన విభాగం నాయకులు కరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఫైర్ స్టేషన్ తనిఖీ చేసిన మన్యం జిల్లా ఫైర్ ఆఫీసర్



సాలూరు విజయ భాను న్యూస్ : సాలూరు ఫైర్ స్టేషన్ నీ పార్వతీపురం మన్యం జిల్లా, జిల్లా ఫైర్ ఆఫీసర్ కె శ్రీనివాసరావు తనిఖీలు నిర్వహించారు. తదనంతరం ఫైర్ స్టేషన్ సిబ్బందితో స్క్వాడ్ డ్రిల్, లీడర్ డ్రిల్, పికింగ్ అప్ డ్రిల్, నాట్స్ అండ్ లైన్స్, సిబ్బందితో చేయించారు. ఈ డ్రిల్ లో సాలూరు ఫైర్ స్టేషన్ ఎస్ఐ యు సుధాకర్ రావు అండ్ స్టాఫ్ పాల్గొన్నారు.



41వ వార్డులో జరగవలసిన అభివృద్ధి పనులు కొరకు కమిషనర్ సాయి కంత వర్మ ని కలిసి వినతి పత్రం అందజేశారు. 41వ వార్డు జ్ఞానపురం మరియు సుబ్బలక్ష్మి నగర్ ప్రాంతాలలో 24/7 పైపు లైన్ల నిర్మాణం కోసం మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల కోసం రోడ్లను త్రవ్వి వదిలేశారు. రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉండడం వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున 41వ వార్డులో రోడ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో 41వ వార్డు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు కోడిగుడ్ల శ్రీధర్ వైఎస్సార్సీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ వి వెలాంగిని రావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలోనే ఇళ్లస్థలాలు ఇవ్వాలని కొడవలి మహిళల వినతి



కాకినాడ, సెప్టెంబర్ 4: తమ కొడవలి గ్రామంలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అక్కడ ఎన్నో స్థలాలు ఖాళీ ఉండగా దూరంగా అడవిలో మాదిరిగా ఉండే ప్రదేశంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారంటూ గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామానికి చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామానికి చెందిన మహిళలు కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం స్పందన అనే కార్యక్రమానికి హాజరై తమ వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా అక్కడకు హాజరైన జిల్లా బీసీ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు వాసంశెట్టి రాజేశ్వరరావు మాట్లాడుతూ కొడవలి గ్రామంలో కొందరు మహిళలకు ఇళ్ళ పట్టాలిచ్చారని, మరికొందరికి కేవలం భూమి చూపించకుండా పట్టాలు కూడా ఇచ్చారన్నారు. కొడవలిలో సుమారు 100 కుటుంబాలకు అవసరమయ్యే ప్రభుత్వ స్థలం ఉండగా కొడవలి, వజ్రకూటం, చెందుర్తి గ్రామాలకు మధ్యలో దూరంగా ఉన్న అటవీ ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడమేంటంటూ ప్రభుత్వాన్ని వాసంశెట్టి ప్రశ్నించారు. అక్కడ నివాసానికి యోగ్యంగా ఉండదని చెప్పారు. తక్షణమే ఆ ప్రాంతంలో ఉన్నవారికి కొడవలి గ్రామంలోనే ఇళ్లస్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని రాజేశ్వరరావు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన మహిళలు పాలిక కుమారి, శెట్టి దేవి, నేతల వరలక్ష్మి, బొడ్డు అరవాలమ్మ, అంజాలపు రాజు, కొప్పిశెట్టి తాతాజీ, చవల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

### అన్నమాచార్య కీర్తనలతో మార్మోగిన పౌర గ్రంథాలయం

విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** “జగనన్నక పద కవితా పితామహుడు అన్నమయ్య విరచితమైన గీతా లతో ఆ ప్రాంగణం పులకించింది. ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కాంభట్ల సాయి కమల, కాంభట్ల లక్ష్మి, మాధవీలత సోదరీమణుల సంయుక్త నిర్వహణలో సోమవారం సాయంత్రం జరిగిన భక్తి సంగీత విభావరి అద్యంతం అలరించింది. తిరుమల తిరుపతి దేవస్థానంకు చెందిన ఆస్థాన గాయకులు గురజాడ మధుసూదనరావు గాన మాధుర్యంతో రెండు గంటల నిర్విరామ అన్నమాచార్య కీర్తనలతో ఉత్తేజపరిచారు. గాయని మణి ప్రముఖ వైద్యురాలు కాంభట్ల సాయి కమల నాలుగు అన్నమాచార్య కీర్తనలతో తన ప్రాభవం చాటుకున్నారు. అదేవిధంగా మరొక విశ్రాంత వైద్యురాలు డాక్టర్ ప్రా కాంభట్ల లక్ష్మి, పి మాధవి లత కూడా పాటలతో అలరించారు.

# అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచారసభ



భీమునిపట్నం : విజయభాను న్యూస్ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ అధ్వర్యములో విశాఖపట్నం లో గల రైల్వే ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, రైల్వే న్యూ కాలనీ లో వచ్చే నవంబరు నెల 24,25,26 తేదీల్లో జరుగబోతున్న అయ్యప్ప మహా సంగమం పూజా కార్యక్రమాలు సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాలు పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గల గురుస్వాములును కలుసుకునే సదుద్దేశముతో తగరపువలస. ,భీమునిపట్నం, పద్మనాభం, పరిసర ప్రాంతాల్లో గల గురుస్వాములును కలుసుకునే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ర అధ్యక్షులు డా: పైల అధిమోహన్ రెడ్డి గురుస్వామి బృందం మరియు మరి కొంతమంది గురుస్వాములు తగరపువలస మెయిన్ రోడ్ లో గల యోగా సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న గురుస్వాములుకు నవంబరు నెలలో జరగబోతున్న అయ్యప్ప మహాసంగమం పూజాకార్యక్రమాలు గూర్చి అధిమోహన్ రెడ్డి గురుస్వామి వివరిస్తూ,దక్షిణ భారతదేశంలో మొట్ట మొదటిసారిగా మన విశాఖపట్నం మహనగరానికి కేరళ రాష్ట్రము లో గల శబరిమలై ఆలయ ప్రదాన తంత్రి బ్రహ్మశ్రీ కంఠరారు రాజీవరు నేతృత్వములో 12 మంది శబరిమలై నంబూద్రిలు,మున్ మేల్ శాంతులు వచ్చి అయ్యప్ప స్వామి మహా సంగమం పూజా కార్యక్రమములు మూడు రోజులు పాటు నిరంతరము గా స్థలశు ద్ధి తో ప్రారంభమై గోపూజ,వాస్తు పూజలు తో త్రికాల యజ్ఞం,అస్టద్రవ్య మహా గణపతి హెూమం,, పుష్పాభిషేకం విలక్కు పూజా,అలంగాడ్ యోగం విశేష కన్యా హెూమములు,

వేద పారాయణం, కేరళ రాష్ట్ర వాయిద్యాలు,సంగీత కచేరీలు చే గాన గంధర్వులు శ్రీ వీరమణి,అభిషేక్ బృందం చే గొప్ప బజానా కార్యక్రమాలు,తో మూడు రోజులు పాటు స్వామి వారు మహాపడి పూజ కార్యక్రమములు జరుగునున్నాయి. అట్లాగే పందలరాజు కుటుంబీకులు అయ్యప్ప స్వామి వారి వంశీయులు దర్శన భాగ్యం కూడా కలుగును అయ్యప్ప మహా సంగమం పూజాకార్యక్రమాలు విజయవంతం చేయుటకు మీయొక్క పూర్తి సహాయ సహకారాలు అందివ్వాలని అధిమోహన్ రెడ్డి గురుస్వాములును కోరారు.తదుపరి కార్యక్రమంలో పాల్గొన్న వివిధ గ్రామాలు,అయ్యప్ప స్వామి సేవాపీఠాలు ధర్మకర్తలు,గురుస్వాములు తమ తమ అభిప్రాయాలను, చూచానలు,సలహాలు తెలియజేస్తూ అయ్యప్ప మహా సంగమం కార్యక్రమం దిగ్విజయముగా జరిపించుటకు గాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ముక్తకంఠంతో గురుస్వాములు హామీ ఇచ్చారు.అట్లాగే అయ్యప్ప మహా సంగమం పూజా కార్యక్రమాలు విజయవంతము చేయుటకు అన్ని ప్రాంతాల్లో గల అయ్యప్ప స్వామి భక్తులతో కమిటీలు వేసి కార్యక్రమం విజయవంతము చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు తదుపరి పూజ్య గురువర్యులు డా పైల అధిమోహన్ రెడ్డి గురుస్వామి కు స్థానిక గురుస్వాములు పూలమాలతో చిరు సత్కారం చేసియున్నారు

ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సబ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డా: పైల అధిమోహన్ రెడ్డి కార్యదర్శి ఎం కిష్టయ్య విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు చరపాక నాగార్జున గురుస్వామి,గాజువాక దర్మాల శ్రీనివాస్ రెడ్డ్ గురుస్వామి ఫణీంద్ర గురుస్వామి రాజేశ్ గురుస్వామితో పాటు శ్రీ మణికంఠ స్వీట్స్ బేకరీ అధినేత అధిమూలం నాగరాజు,

లక్ష్మీపురం శ్రీ ఆయ్యప్పస్వామి సేవాపీఠం దర్మకర్త డా: గాడు తాతినాయుడు భీమిలి శ్రీ వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవాపీఠం గురుస్వాములు కె ఎర్రినాయుడు,కదిరి జగన్నాధం , మొకర నరసింగరావు తగరపువలస పురోహితులు పెంటకోట వెంకటరమణ శర్మ,తమ్మినసూరిబాబు,రాము,, మజ్జివలస గురుస్వాములు నీలాపు సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# స్పందన కార్యక్రమంనకు 2 అర్జీలు

భీమునిపట్నం :విజయభాను న్యూస్ జీ వి ఎం సి జోనల్ కార్యాలయంలో. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంనకు 2 అర్జీలు వచ్చినట్లు భీమిలి జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి.రాము తెలిపారు. వీటిలో పట్టణ ప్రణాళిక విభాగానికి - 2 వచ్చినట్లు చెప్పారు. తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందనీ ఆయన అన్నారు.

# విజయభాను సంపాదకీయం

## సంగీత సాహిత్యాది విషయాలలో వీరిద్దరూ అగ్రగణ్యులు

కాళిదాసు 'మాళవికాగ్ని మిత్రము' నాటకంలో-ఇద్దరు అధ్యాపకులుంటారు. సంగీత సాహిత్యాది విషయాలలో వీరిద్దరూ అగ్రగణ్యులు. ఇరువురిలో ఎవరు గొప్ప అనేది తేల్చడం ఎవరివల్లా కాలేదు. చివరికి ఈ అధ్యాపకుల్లో ఎవరు గొప్ప అనేది తేల్చమని రాజుగారు మంత్రికి బాధ్యత అప్పగిస్తాడు. మంత్రిగారు ఆ అధ్యాపకుల ప్రధాన శిష్యులను రప్పించి, పాండిత్యంలో పోటీ నిర్వహిస్తాడు. ఈ పోటీలో గెలిచిన శిష్యుడి గురువును విజేతగా ప్రకటిస్తాడు. ఉపాధ్యాయుడి ఘనత అతని శిష్యులు సాధించే విజయం మీద, నడవడిక మీద ప్రతిబింబిస్తుందని మహాకవి కాళిదాసు చెబుతాడు. 'జీవితం అంటే ఏమిటో బోధించిన నా ఉపాధ్యాయుడు అరిస్టాటిల్‌కి ఎప్పుడూ ఋణపడి వుంటాను. తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే...నా గురువు నాకు జీవితాన్నిచ్చాడు' అంటాడు అలెగ్జాండర్. సమాజంలో గురువు పాత్ర ఎప్పుడూ విశిష్టమైనదే. అందుకే 'మాతృ దేవోభవ.. పితృ దేవోభవ... ఆచార్య దేవోభవ...' అని తల్లిదండ్రుల తర్వాతి స్థానాన్ని గురువుకిచ్చారు. ఏ ఉత్తమ గురువు కూడా...ఒక్క పాఠ్యాంశాలను బోధించడంతోనే సరిపెట్టుకోరు. ఉన్నతమైన ఆశయాలను బోధిస్తారు. ఆ ఆశయ సాధన దిశగా దిశానిర్దేశం చేస్తారు. ప్రపంచ గమనాన్ని అవగతం చేస్తారు. సమాజ స్థితిగతులను అధ్యయనం చేసి, నవతరానికి ప్రగతిబాట అవుతారు. తన శిష్యుల ఎదుగుదలకు నిచ్చెన మెట్టవుతారు.

'యతో హస్త: తతో దృష్టి: / యతో దృష్టి: తతో మన:' అని సాగరసంగమం సినిమాలో కమల్‌హాసన్ చెబుతాడు. తన శిష్యురాలు తనను ద్వేషిస్తుందని తెలిసినా, ఆ విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్న ఆశయంతో తన గురుత్వాన్ని ప్రదర్శిస్తాడు. చేత్తో రాస్తేనే దృష్టి అక్కడ నిలుస్తుంది. దృష్టి నిలిస్తేనే మనసు నిమగం అవుతుంది అని ఆ శ్లోకం చెబుతుంది. 'చదువు మనిషిని సంపూర్ణమైన వ్యక్తిగా తీర్చిదిద్దుతుంది, చర్చ సంసిద్ధ మానవుడిగా తీర్చిదిద్దుతుంది, రాత కచ్చితమైన మానవునిగా తీర్చిదిద్దుతుంది' అని 16వ శతాబ్దినాటి బ్రిటిష్ రాజనీతిజ్ఞుడు ఫ్రాన్సిస్ బేకన్ అన్నాడు. నాలుగు గోడల మధ్య ఉన్నత సమాజాన్ని తీర్చిదిద్దే రూపశిల్పి గురువు. రాయని చదువు నిరర్థకం అని, తరగతి గదిలో అభ్యసించే చదువే ఉత్తమమని, తరగతి గదిలో ఉపాధ్యాయుని బోధనకు మరేదీ ప్రత్యామ్నాయం కాదని అనేక సర్వేలు చెబుతున్నాయి. ఆన్‌లైన్ చదువులు, సాంకేతిక విజ్ఞానం అవసరమే. సాంకేతికతను స్వాగతించాల్సిందే. కానీ, ఆడియో బుక్ వింటే... చదవడం అవుతుందా? ఆన్‌లైన్ క్లాసులు చూస్తే... చదివినట్లవుతుందా? ఇప్పటికే కార్పొరేట్లను విద్యారంగంలోకి అనుమతించి విద్యను వ్యాపారమయం చేశారు. 'నూతన విద్యా విధానం' అంటూ ప్రభుత్వాలు రకరకాల విన్యాసాలు చేస్తున్నాయి. వీటికి తోడు... విద్యార్థులు తక్కువగా వున్నారనే పేరుతో పాఠశాలల విలీనం చేయడం, ఉపాధ్యాయులు వేతనాల కోసం ప్రతినెలా ఎదురుచూడాల్సి రావడం, ఉపాధ్యాయులకిచ్చే అరకొర సదుపాయాల్లో సైతం కోత విధించడం వంటి అనేక సమస్యలు అధ్యాపకులకు శిరోభారంగా మారాయి.

'ఏ దేశ భవిష్యత్ అయినా... ఆ దేశ పాఠశాలల తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుంది' అంటారు విద్యావేత్త కొఠారి. సమాజంలో మనిషి తలరాత మార్చేది చదువు. ఆ చదువుకు బలమైన పునాదులు నిర్మించేది గురువు. అలాంటి ఒక సుహృద్భావ వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. లౌకిక విలువలకు వలువలిప్పి నడివీధిలో నడిపిస్తున్న కౌరవ క్రౌర్యానికి... విలువలను నేర్పాల్సింది ఉపాధ్యాయులే. 'జీవితంలో ఒక్కసారైనా ఒక గొప్ప అధ్యాపకుడి చేతిలో పడితే, ఆ వ్యక్తి గొప్ప నాగరికుడిగా మారే అవకాశం వుంది' అంటాడు బెట్రాండ్ రస్సెల్. విద్యావ్యవస్థను శరవేగంగా కాషాయీకరిస్తోన్న ప్రస్తుత తరుణంలో ఇలాంటి గొప్ప గురువుల అవసరం సమాజానికి ఎంతో వుంది. 'బండరాతిని శిల్పఖండముగ మలచి/ చెలువమ్ము గూర్చెడు శిల్పి రీతి' అని ఓ కవి అన్నట్టు...తన వ్యక్తిత్వంతో విద్యార్థులను ప్రభావితం చేయగలిగిన ప్రతి గురువూ... విద్యార్థుల మనసుల్లో చిరస్థాయిగా మిగిలిపోతాడు. వేలాది మంది ఉత్తమ నాయకులను ఈ దేశానికి అందించిన గురువులందరికీ 'ఉపాధ్యాయ దినోత్సవం' శుభాకాంక్షలు. మళ్లీ అటువంటి వారసత్వాన్ని నిర్మించేందుకు ఉపాధ్యాయులంతా కంకణం కట్టుకోవాలి.

# 60 వ వార్డులో నూతన పైప్ లైన్ పార్కులకు శంకుస్థాపన



ములగాడ( విజయభాను న్యూస్) : పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 60 వార్డులో నూతనంగా నిర్మించ తలపెట్టిన మంచినీటి పైపులైన్ కు సోమవారం శంకుస్థాపన జరిగింది. విశాఖ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగినట్టు తెలిపారు. వైఎస్ఆర్టీసీ జిల్లా అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ ,మాజీ కార్పొరేటర్ పిల్ల కన్నబాబు వార్డు సీనియర్ నాయకులు ఆడారి హరీష్,జిమ్ శ్రీను, మళ్ళ ధనలత జిమ్ము శ్రీను నరేష్,కామాక్షి మనోహర్ పెద్ద ఎత్తున కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మక్కువ ఎలక్ట్రికల్ ఏఈ సస్పెన్షన్

సాలూరు విజయ భాను న్యూస్ : సాలూరు నియోజక వర్గం మక్కువ మండలం దెబ్బగడ్డ గ్రామానికి చెందిన బి ఈశ్వరరావు రైతు వద్ద ములక్కాయ వలస దగ్గర 40 వేల రూపాయలు లంచం తీసుకున్న తర్వాత ఏసీబీ వారిని చూసి ఎఇ శాంతారావు పరిగెత్తి పారిపోయిన విషయం పాఠకులకు విదితమే. ఈ కేసులో ఏసీబీ వారు ఎదుట నాలుగు రోజుల తర్వాత లొంగిపోయి,ఏసీబీ కోర్టులో బెయిల్ తెచ్చుకొని బెయిల్ పై వచ్చారు. తర్వాత మాకు ఎలక్ట్రికల్ ఆఫీసులో జాయిన్ అయ్యారు. అనంతరం ఏ పి ఈ పి డి సి ఎల్ అధికారులు హెచ్ ఆర్ డి రవికుమార్ విశాఖపట్నం వారు ఎలక్ట్రికల్ ఏఈ శాంతారావుని సస్పెండ్ చేస్తూ ఆదివారం సాయంకాలం ఉత్తర్వులు జారీ చేశారు. పై అధికారులు సస్పెండ్ చేసిన ఉత్తర్వులు ఉమ్మడి జిల్లా



ఎలక్ట్రికల్ ఎస్ ఇ ఎం లక్ష్మణరావు ఏఇ శాంతారావు ని సస్పెండ్ చేస్తున్నట్టుగా తెలియజేశారు.

# క్యాన్సర్ తో బాధపడుతున్న చిన్నారికి హెల్పింగ్ హాండ్స్ సభ్యులు చేయూత



పరవాడ:- మండలం భరణికం గ్రామంలో ఆడుతూ పాడుతూ తిరిగే ఆ చిన్నారికి పెద్ద కష్టం వచ్చి పడింది. అభం శుభం తెలియని ముక్కుపచ్చలారని ఆ పాపకి పట్టుమని నాలుగేళ్లు కూడా నిండకుండానే విధి ఆడుకుంది. తండ్రి కార్పెంటర్, తల్లి గృహిణి. సప్పా శివాజీ దంపతులకు నాలుగేళ్ల కుమార్తె డిస్మితకు అనుకొని ఉపద్రవం ముంచుకొచ్చింది. కుమార్తెకు గత కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగోకపోవడంతో విశాఖలోని ప్రముఖ చిన్నపిల్లల హాస్పిటల్ చేర్చి అన్ని పరీక్షలు చేయించారు. ఓ పిడుగు లాంటి వార్త వాళ్ళ గుండె పగిలేలా చేసింది. బ్లడ్ క్యాన్సర్ గా వైద్యులు నిర్ధారించడంతో తల్లిదండ్రులు గుండె పగిలేలా రోదించారు. గుండె రాయి చేసుకుని కుమార్తెను బ్రతికించుకోవడం కోసం వైద్యుల సూచన మేరకు జీవీఎంసీ 85 వ వార్డు ఫార్మాసిటీ కాలనీలో గల హోమీబాబా క్యాన్సర్ ఆసుపత్రిలో చేర్పించారు. అన్ని పరీక్షలు చేసిన తర్వాత వైద్యులు సుమారు 8 నెలల పాటు వైద్యం అందించాలని అందుకు కొంతమేర డబ్బులు అవసరం అవుతుందని వైద్యులు తెలిపారు. వాళ్ళు యొక్క ఆర్థిక స్తోమత అంతంత మాత్రమే కావడంతో దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న భరణికం హెల్పింగ్ హాండ్స్ సభ్యులు డిస్మిత తల్లి దండ్రుల ను సంప్రదించి డిస్మిత ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని తమ తోటి మిత్రులు , బంధువులు సహాయంతో 97000/- వేల రూపాయలను సమకూర్చి గ్రామ సచివాలయంలో తల్లిదండ్రులకు గ్రామ పెద్దల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భరణికం గ్రామ సర్పంచ్ కుర్రు పూజ, మాజీ సర్పంచ్ బొండా తాతారావు,దాట్ల గణేష్ రాజు, పెదిశెట్టి శేఖర్, బోండా సతీష్ మరియు హెల్పింగ్ హెండ్స్ సభ్యులు ఉడుకుల రవికుమార్, సాహిత్య శ్రావ్య, ద్వారపూడి రమేష్ కుమార్,పాచిల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సమీక్షణం

## దుష్టులకు దూరంగా వుండవలెను

దుష్టులతో స్నేహం చేస్తే మనకూ అదే విధమైన పేరు వస్తుంది. మీరు మంచివారయినా మీ సావాసగాళ్ళు చెడ్డవారైతే మిమ్మల్ని కూడా చెడ్డవారిగానే ఈ లోకం పరిగణిస్తుంది. తాడిచెట్టు క్రింద కూర్చుని పాలు త్రాగినా కల్లు తాగుతున్నాడనే అంటారు. అంటే దుష్టుల ఛాయకు అంత చెడ్డపేరు వుందన్నమాట. చెడ్డవారితో స్నేహం మొదలు బాగానే వుంటుంది. కానీ చివరకు వ్యసనాలను, అనేకమైన ఇతర దుర్గుణాలనూ నేర్పిస్తుంది. కాబట్టి చెడ్డవారికి దూరంగా వుండటం మంచిది. ఈ విషయాన్ని ఓ వేమన పద్యం ద్వారా విందాం.

'కానివానితోడు గలసి మెలుగుచున్న  
గానివానివలెనె కాంతురవని  
తాడిక్రిందుబాలు త్రాగిన చందమౌ  
విశ్వదాభిరామ వినురవేమ'


... రచయిత  
వడ్లమాని అన్నపూర్ణ

# పంచాంగం

మంగళవారం  
05-09-2023

a **మేషం** : కొంతమంది సూటిపోటి మాటలు పడటం వల్ల మానసిక ఆందోళనకు గురవుతారు. పాత వస్తువులను కొని ఇబ్బందులను ఎదుర్కొంటారు. ట్రాన్స్‌పోర్టు, ట్రావెలింగ్ రంగాల వారికి కలిసిరాగలదు. దూర ప్రాంతాలకే చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. b **వృషభం** : ధనం ఏమాత్రం నిలబెట్టలేక పోయినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు. సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. అకాల భోజనం, ప్రశాంతత లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు పనివారలతో సమస్యలు తలెత్తుతాయి. రిజిస్ట్రేషన్లకు ఇది అనువైన సమయం కాదు.c **మిథునం** :మీరు చేసే పనులకు బంధువుల నుంచి విమర్శలు, వ్యతిరేకత ఎదుర్కొనక తప్పదు. ముఖ్యులకు బహుమతులను అందజేస్తారు. రాబోయే కాలంలో ఖర్చులు, అవసరాలు మరింత పెరిగేందుకు ఆస్కారం ఉంది. నిరుద్యోగులకు ఉపాధి పథకాలు సంతృప్తికరంగా సాగుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండటం మచిది.d **కర్కాటకం** : ప్రముఖులను కలుసుకుని బహు మతులను అందజేస్తారు. మధ్యవర్తిత్వం వహించుట వల్ల ఇబ్బందులను ఎదుర్కొం టారు. మీలోని శక్తిసామర్థ్యాలు ద్విగుణీకృతమయ్యే అవకాశం దక్కుతుంది. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో వారికి ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ధన లబ్ధి పొందుతారు.e **సింహం** : ప్రైవేటు సంస్థలలోని వారికి ప్రతి విషయంలోనూ ఓర్పు , లౌక్యం అవసరం. మీ అభిరుచులకు తగిన వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. విదేశాలకు వెళ్లడానికి చేయు యత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు పనివారితో చికాకులు ఎదురవుతాయి. ఉద్యోగస్తుల హోదా పెరగడంతో పాటు... బరువు బాధ్యతలు అధికమవుతాయి. f**కన్య** :ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అనుకూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు బోగస్ ప్రకటనలు, కొత్త వ్యక్తుల పట్ల అప్రమత్త అవసరం. గృహంలో చికాకులు తొలగి ప్రశాంతత నెలకొంటుంది. మీ సంతానం కోసం ధనం బాగా వ్యవం చేయవలసి వస్తుంది.g **తుల** : ఇప్పటివరకు విరోధులుగా ఉన్న వ్యక్తలను సుముఖం చేసుకోగలుగుతారు. ప్రేమికులు పెద్దల ఆగ్రహావేశాలకు గురికావలసి వస్తుంది. వాహన చోదకులకు ఆటంకాలు తప్పవు. బంధు మిత్రులతో మనస్పర్థలు తలెత్తు తాయి. చేతి వృత్తి వ్యాపారులకు లాభదాయకం. రాజకీయ రంగాల వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది.h **వృశ్చికం** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తినిస్తాయి. మిత్రుల కారణంగా మీ కార్యక్రమాలు మార్చుకోవలసి వస్తుంది. బంధువుల రాక వల్ల ఖర్చులు అధికమవుతాయి. సిమెంట్, ఇసుక, ఐరన్, కలప వ్యాపారులకు పురోభివృద్ధి.i **ధనుస్సు** :వ్యాపారాల్లో నూతన భాగస్వాములను చేర్చుకునే విషయంలో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి వస్తుంది. పత్రిక, ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యం తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. విద్యార్థుల ఆలోచనలు పక్కదారి పట్టే ఆస్కారం ఉంది. దైవ కార్య క్రమాలకు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుపుతారు.j **మకరం** : ఉద్యోగస్తుల శక్తి సామర్థ్యాలను అధికారులు గుర్తిస్తారు. మీ శ్రీమతి సలహా పాటించడం చిన్నతనంగా భావించకండి. విద్యా, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. కాంట్రాక్టర్లకు ఇంజనీరింగ్ అధికారుల నుంచి అభ్యంతరరాలెదుర్కోవలసి వస్తుంది.k **కుంభం** :చిన్నాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. మీ జీవిత భాగస్వామి సలహా తీసుకోవడం శ్రేయస్కరం. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. ప్రైవేటు సంస్థలలోని వారికి ఓర్పు, నేర్పు పరీక్షా సమయం. అనవసరపు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. రుణ యత్నాలు వాయిదా పడతాయి. దూర ప్రయాణాలు విసుగు కలిగిస్తాయి. L **మీనం** : వ్యాపారంలో పెరిగిన పోటీని తట్టుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తారు. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణ బాధలు తొలగుతాయి. నిరుద్యోగులకు ఇంట ర్వ్యూలు, రాత పరీక్షలలో మెళకువ, ఏకాగ్రత అవసరం. పత్రాలకు సంబంధించిన విషయాలలో ఏకాగ్రత ముఖ్యం. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు.

# సువర్ణముఖి నదీ తీరమున వెలసిన శ్రీకాళహస్తీశ్వరుడు



సువర్ణముఖీ నదీ తీరమున వెలసిన ఈ స్వామి శ్రీకాళహస్తీశ్వరుడు. స్వయంభువు లింగము, లింగమునకెదురుగా వున్న దీపము లింగము నుండి వచ్చు గాలికి రెపరెపలాడును. శ్రీకాళహస్తిని దక్షిణ కాశీ అని అంటారు. ఇక్కడి అమ్మవారు జ్ఞానప్రసూనాంబ, అంబాత్రయములలో ఒకరు. శివలింగము ఇక్కడ వర్తులాకారము వలె గాక చతురస్రముగ వుంటుంది. ఇది కార్తీకమాసంలో తప్పక సందర్శించవలసిన క్షేత్రం...

స్థల పురాణాల ప్రకారం ఇది బ్రహ్మకు జ్ఞానమును ప్రసాదించిన ప్రదేశం. వశిష్ఠుడు, సాలెపురుగు, పాము, ఏనుగు, బోయడు అయిన తిన్నడు (కన్నప్ప), వేశ్య కన్యలు, యాదవ రాజు, శ్రీ కాళహస్తీశ్వర మాహాత్మ్యం వ్రాసిన ధూర్జటి) వంటి వారి కథలు ఈ క్షేత్ర మహాత్మ్యంతో పెనవేసుకొని ఉన్నాయి.

కన్నప్ప అనే వేటగాడు నిత్యం స్వామిని కొలుస్తుండేవాడు . అతని భక్తిని పరీక్షించడానికి స్వామి ఒకరోజు తన కంటినుండి నెత్తురు కార్చేడట. వెం టనే కన్నప్ప తన కన్ను పీకి స్వామి కంటికి అమర్చాడట. అప్పుడు స్వామి రెండవకంటి నుండి కూడ నెత్తురు కారటం మొదలయింది. భక్తుడె%న కన్నప్ప సందేహించకుండా తన రెండవకన్ను కూడా పీకి స్వామికి అమ ర్చాడు. స్వామి ప్రత్యక్షమె% భక్తుడె%న కన్నప్పని కరుణించి ముక్తి ప్రసాదిం చాడు. ఈ దేవాలయము చాలా పెద్దది,

పై కప్పుపై రంగులతో చిత్రించిన అనేకము లయిన చిత్రములు వున్నాయి. మణికుండేశ్వరాఖ్య అనే మంది రమువున్నది. కాశీ క్షేత్రములో వలె ఇక్కడ చనిపాయే వారికి పరమశివుడు ఓంకార మంత్రమును, తారక మంత్రమును ఉపదేశించి మోక్షము ఇచ్చునని భక్తుల నమ్మకము. పాతాళ విఘ్నేశ్వరాలయం: దేవాలయ ప్రాంతము లోనే పాతాళ విఘ్నేశ్వరాలయము కలదు. దేవాలయమునకు సమీప ములోగల కొండపై భక్త కన్నప్పకి చిన్న ఆలయము నిర్మించారు. శ్రీకాళహస్తీశ్వరాలయము రాజగోపురము యొక్క సింహద్వా రము దక్షిణాభిముఖము. స్వామి వారు ఉత్తరాభి ముఖు వుంటారు. ఆదిశంకరులు ఇక్కడ శ్రీ చక్రము స్థాపించారు. ఈ క్షేత్రమునకు గల ఇతర నామములు దక్షిణ కైలాసమనియు, సత్య మహా భాస్కరక్షేత్రమనియు, సద్యోముక్తిక్షేత్రమనియు, శివానం దైక నిలయమనియు

# సంకీర్తన

పేర్కొనటం జరిగింది. మహా శివరాత్రినాడు ఇక్కడ బ్రహ్మాండమైన ఉత్సవం జరుగుతుంది. **నాలుగు దిక్కుల దేవుళ్ళు** గుడి గర్భాలయంలోని శ్రీకాళ హస్తీ శ్వర, జ్ఞాన ప్రసూ నాంబ విగ్రహాలు. శ్రీకాళహస్తీశ్వర ఆలయం నిర్మాణంలో ఒక ప్రత్యేకత ఉంది.

ఇక్కడ వినాయ కుడు, శ్రీకాళహస్తీ శ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు, దక్షిణా మూర్తి ఒక్కొక్కరు ఒక్కొక్క దిక్కునకు అభిముఖులె% ఉన్నారు. ఆలయ దర్శనం ద్వారా చతుర్విధ పురుషార్థ సిద్ధి లభిస్తుందనడానికి ఇది సూచన అని భక్తుల విశ్వాసం. పాతాళ గణపతి ఉత్తరాభి ముఖునిగాను, జ్ఞానే ప్రసూనాంబ తూర్పు ముఖం గాను, కాళ హస్తీశ్వరుడు పశ్చిమ ముఖంగాను దక్షిణామూర్తి దక్షిణ ముఖం (మహా ద్వారం ఎదురు)గాను ఉన్నారు.

# జగనన్నకు చెబుదాం అర్జీలు సత్వరమే పరిష్కరించాలి

–జిల్లా కలెక్టర్ డా. ఏ మల్లికార్జున.



విశాఖపట్నం, సెప్టెంబర్ 04 :- జగనన్నకు చెబుదాం (స్పందన) అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ. మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన జగనన్నకు చెబుదాం( స్పందన) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి విజ్ఞప్తులు వచ్చినపుడు సకాలంలో విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమం లో వచ్చే ప్రజా సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అవసరమైతే వ్యక్తిగతంగా తనిఖీ చేసి సంతృప్తికరంగా పరిష్కార మార్గం చూపించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో 172 విజ్ఞప్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే.ఎస్. విశ్వనాథన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎస్. శ్రీనివాస మూర్తి , ఆర్డిఓ హుస్సేన్ సాహెబ్ , పోలీస్ అధికారులు , మున్సిపల్ అధికారులు జిల్లా అధికారులు పాల్గొన్నారు

# సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా..



అనంతగిరి, విజయభాను న్యూస్ అనంతగిరి : సోమవారం గిరిజన సంఘం కార్యాలయం నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం అక్కడే నిరసన ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమం నకు మద్దతుగా వచ్చిన సీపీఎం పార్టీ రాష్ట్ర నాయకులు దాడాల సుబ్బారావు మాట్లాడుతూ వెంటనే గిరిజన స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి గిరిజన నిరుద్యోగులకు టీచర్ పోస్టులు భర్తీ చేసి ఉద్యోగాలు ఇవ్వాలని ఎస్టీ బ్యాక్ లాక్ పోస్టులు ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు అటవీ హక్కుల చట్టం ప్రకారం ప్రతి కుటుంబానికి 10 ఎకరాలు ఇవ్వాలని ఉన్నప్పటికీ ఇప్పటికీ ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేదని విమర్శించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు కేంద్రంలో నరేంద్ర మోడి రాష్ట్రంలో జగన్ మేము అధికారంలోకి వస్తే పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు తగిస్తామని హామీ ఇచ్చి ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే అధిక ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈకార్యక్రమంలో టోకూరు సీపీఎం సర్పంచ్ కిల్లో మోస్య మండల నాయకులు సీవేరి కొండలరావు వంతల బుద్రయ్య జేష్ట వెంకటరమణ మామిడి క్రిష్ణ పాంగి పాయు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# ఏపీలో జగనన్న విద్యుత్ కోతల పథకం

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: ఏపీలో జగనన్న విద్యుత్ కోతల పథకం అమలు చేస్తున్నారని, ఇక పరిశ్రమలకు కూడా కష్టకాలం వచ్చేసిందని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ట్విటర్ వేదికగా విమర్శించారు. విద్యుత్ సరఫరాలో భారీ కోతలు విధిస్తూ, వారానికోరోజు పవర్ హాలిడే ప్రకటించి పరిశ్రమల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలపై నాలుగున్నరేళ్లుగా పిడుగులు పడుతూనే ఉన్నాయన్నారు. పరిశ్రమలను వైకాపా ప్రభుత్వానికి డబ్బులు కట్టే సంస్థలుగానే చూస్తున్నారు తప్ప.. అవి కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయని, వాటిని కాపాడుకోవాలన్న ఆలోచనే లేదని విమర్శించారు. కరెంట్ ఛార్జీలను ఇష్టమొచ్చినట్లుగా పెంచడంతో ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమలు దాదాపుగా మూతపడ్డాయని, ఇప్పుడు ఇతర పరిశ్రమలకూ అదే పరిస్థితి తీసుకొస్తున్నారని విమర్శించారు.

" ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పుడు సహజంగా పరిశ్రమలకు ఏప్రిల్, మే నెలల్లో పవర్ హాలిడే ప్రకటిస్తారు. కానీ సెప్టెంబరు తొలివారంలోనే ఈ విధానాన్ని అమలు చేయడం వైకాపా ప్రభుత్వ చేతకాని, అసమర్థ పాలనకు నిదర్శనం. ఇప్పుడే ఇలాంటి పరిస్థితి ఉంటే భవిష్యత్తులో ఇంకా ఎలాంటి దారుణాలు ఎదుర్కోవాల్సి వస్తుందో! సీఎం గారూ.. మీరు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ. వేల కోట్ల భారం వేశారు. పంట చేతికి వచ్చే సమయానికి విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులకు ఇస్తానన్న 9 గంటల కరెంట్‌ను కూడా సక్రమంగా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. రాష్ట్ర విభజన తరువాత 22 మిలియన్ యూనిట్లు లోటు ఉన్న రాష్ట్రాన్ని అప్పటి సీఎం చంద్రబాబు తన అనుభవంతో సర్ ప్లస్ చేసి ప్రతి ఇంటికి 24 గంటలు, పరిశ్రమలకు 24/7 కరెంట్ అందించారు.

మీరు అధికారంలోకి రాకముందు సర్‌ప్లస్‌లో ఉన్న విద్యుత్ ఇప్పుడెందుకు అస్తవ్యస్తంగా మారిందో శ్వేతపత్రాన్ని విడుదల చేయగలరా మీ అసమర్థ పాలన వల్ల కేవలం విద్యుత్ వ్యవస్థ మాత్రమే కాకుండా అన్ని విభాగాల్లో రాష్ట్రం భ్రష్టు పట్టిపోయింది.

మీరు తగిన మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గరలోనే ఉన్నాయి" అని ట్విటర్ వేదికగా గంటా శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఔట్సోర్స్ డ్రైవర్లు ఆందోళన



విజయ భాను : యానం కేంద్ర పాలిత ప్రాంతం ప్రాంతం యానం నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రి నందు గత 17 ఏళ్లుగా అవుట్ సోర్స్ సిబ్బంది గా పనిచేస్తున్న 108 అంబులెన్స్ డ్రైవర్లను ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేయాలని డ్రైవర్లు నిరసన చేపట్టారు. సోమవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రి నందు నల్ల బ్యాడ్జీలతో డ్రైవర్లు తమ నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సకాలంలో తమ జీతాలను చెల్లించాలని, ఏళ్ల తరబడి పనిచేస్తున్న మమ్మల్ని రెగ్యులర్ చేసి, మమ్మల్ని ఆదుకోవాలని, వారి ఉద్యోగాల పట్ల భద్రత కల్పించాలని డ్రైవర్లు ప్రధానంగా డిమాండ్ చేశారు. అంబులెన్స్ డ్రైవర్లకు అనుసంధానంగా, టెక్నీషియన్లు, అటెండర్లను నియమించాలని, అనంతరం హాస్పిటల్ ఎదురుగా నిరసన తెలియజేసి, ప్రకార్డులను పట్టుకుని ర్యాలీగా బయలుదేరి ప్రాంతీయ పరిపాలన అధికారి కార్యాలయం వద్ద కొంతసేపు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. కోవిడ్ సమయంలో జీతాలు లేకపోయినా ప్రాణాలకు సైతం తెగించి కష్టపడి పని చేశామని, మా సేవలను గుర్తించి తక్షణమే ప్రభుత్వం, అధికారులతో కమిటీ వేసి తమకు న్యాయం చేయాలని ప్రధానంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 108 అంబులెన్స్అవుట్ సోర్స్ డ్రైవర్లు, సెక్రటరీ బి మసలయ్య, జాయింట్ సెక్రెటరీ కె, ఎస్, డి ,ఎస్, రామలింగం. సభ్యులు బొడ్డు ప్రసాద్, కడలి కిరణ్, ఈశ్వర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చింతకాయల అయ్యన్నపాత్రుడు కి జన్మదిన శుభాకాంక్షలు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం నుండి స్వగ్రామమైన ఒక బృందంగా నర్సీపట్నం వెళ్లి ఉత్తరాంధ్ర టైగర్, మాజీ మంత్రివర్యులు, టిడిపి పొలిట్ బ్యూరో నెంబర్, పిదల పెన్నిధి, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, వైయస్సార్ సిపి పార్టీ వాళ్లకి సింహస్వప్నం అయినటువంటి మా అన్న చింతకాయల అయ్యన్నపాత్రుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి తిమీ. ఈ సందర్భంగా అయ్యన్న మాతో మాట్లాడుతూ రాబోయే 2024 సంవత్సరం లో జరిగిన సార్వత్రా ఎన్నికల్లో బీసీ కులాలు అందరూ ఏకమై నారా చంద్రబాబు నాయుడు ని మన రాష్ట్రానికి సీఎంగా చేయాలని, వైసిపి పార్టీ నాయకులు పోలీసులు తో మనపై ఒత్తిడి తెచ్చి పెడుతున్న మోసపూరిత, కక్షపూరిత కేసులకు భయపడద్దని ఆయన తెలియజేశారు.తదుపరి అలాగే మేము అందరం పుష్ప గుచ్చాలతో మరియు సాల్వాలతో సత్కరించి అనంతరం విల్లూరి దంపతులు వారి విల్లూరి చిన్నతల్లి చారిటబుల్ ట్రస్ట్ మేమెంటోను అందజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో విశాఖ తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, టిడిపి బీసీ గవర సామాజిక వర్గం సాధికారత సమితి సభ్యురాలు తిరుమల దేవి చక్రవర్తి, మరియు టిడిపి పార్లమెంట్ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి దాసాన సత్యనారాయణ, జీవీఎంసీ 34 వ వార్డు అధ్యక్షులు వాసుపల్లి రామ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఈలపాటి అప్పారావు, అలిపిల్లి అప్పారావు, సింగంపల్లి మాధవి తదితరులు పాల్గొన్నారు

# అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతతో పరిష్కారించాలి : జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 04: ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో వచ్చిన అర్జీలను అలసత్వం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలను సావదానంగా వింటూ, వివిధ సమస్యల పై వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రజలందరి ప్రభుత్వం ఇది.. వివక్షకు తావే లేదు

## – మంత్రి ధర్మాన పర్యటన
## – పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం

శ్రీకాకుళం : రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఇవాళ నిమ్మాడ గ్రామంలోనూ, ఇంకా పరిసర ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. వాంగ్రాడలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభించి, అక్కడి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. నాడు – నేడు కార్యాచరణ అమలులో భాగంగా చిన్నబమ్మిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (అంచనా విలువ 61.42 లక్షలు) చేపట్టిన పనులను సైతం ప్రారంభించారు. రూ.1.85 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (నిమ్మాడ) ప్రారంభించారు. అనంతరం నిమ్మాడ జంక్షన్లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ. "ప్రజలందరి ప్రభుత్వం ఇది. వివక్షకు ఇక్కడ తావు లేదు. అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకూ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం.

అలానే గ్రామాలలో సమగ్ర భూ సర్వే చేపట్టాం. సమగ్ర భూ సర్వే జరిగి వందేళ్లు అవుతుంది. బ్రిటిష్ కాలం నాటి రెవెన్యూ రికార్డులపైనే మనం ఈనాటికీ ఆధార పడి ఉన్నాం. అందుకే శాస్త్రీయతకు చోటు ఇస్తూ, ఆధునిక యంత్రాలతో కూడిన సర్వే చేపడుతున్నాం. స్వాతంత్ర్యం వచ్చాక ఈ 75 ఏళ్లలో ఎన్నో ప్రభుత్వాలు వచ్చాయి. ఎవ్వరూ ఆ పని చేయడానికి ప్రయత్నం చేయలేదు. సమాజం స్థితిలో మార్పు కోసం, ప్రయోజనం కోసం,అలానే ఉన్నతి కోరి వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గ్రామాలలో తగువులు లేకుండా, ఒక్క పైసా కూడ తీసుకోకుండా, ఉచితంగా హద్దులు వేసి ఇస్తున్నాం. ఇది ఓట్లు కోసం చేసిన పని కాదు. మంచి మార్పు కోరి, శాంతియుత జీవనం కోరి చేస్తున్న పని గతంలో భూ తగాదాల కారణంగా అన్నదమ్ముల మధ్య, బంధువుల మధ్య తగాదాలు రేగేవి. దీంతో కోర్టులో ఏళ్ల తరబడి వివాదాలు నడిచేవి. అలాంటివి లేకుండా ఉండేందుకే ఇవాళ సమగ్ర భూ సర్వే చేపట్టి, సంబంధిత వివరాలను అప్ డేట్ చేస్తున్నాం. ఇన్ని మంచి పనులు చేస్తున్న సీఎం జగన్ ను గత ముఖ్యమంత్రి సైకో అంటున్నారు. ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. మీ చుట్టుపక్కల పరిసరాలను గమనించండి. ఏ మేరకు అభివృద్ధి జరిగిందో చూడండి.

ధనవంతుల పిల్లలకు పోటీగా ఇవాళ విద్య అందుకునేందుకు వీలుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దాం. ఇవన్నీ పిల్లలు ఓటు వేస్తారని చేయడంలేదు. ఇన్ని చేస్తున్నా చంద్రబాబు కుమారుడు జగన్ ను సైకో అంటున్నారు. ఆయనే అసలైన సైకో. ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు మానుకోవాలి. స్కూల్లో ఆహ్లాద కరమైన వాతావరణం ఉంది. అందుకు తగ్గ వసతులు ఇవాళ అందుబాటులో ఉన్నాయి. విద్యతోనే సామాజిక ఉన్నతి అని గుర్తించి పనులు చేస్తున్నాం. నిధులు వెచ్చిస్తూ ఉన్నాం. నాలుగేళ్ల పాలనలో పౌరులు అందరూ ఏ మేరకు సంతృప్తి చెందారో ఎవరికి వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. ఇది వైఎస్సార్సీపీ ప్రభుత్వం వల్ల వచ్చిన మార్పులు. పిల్లల చదువు తల్లిదండ్రులకు భారం అవ్వకూడదు అని షూస్,బెల్ట్, యూనిఫాం, అలానే మంచి ఆహారం అందిస్తున్నాం. స్కూల్స్ లో మార్పులు గమనించాలి. అలానే విద్యకూ వైద్యానికీ ఇవాళ ప్రభుత్వం వెచ్చిస్తున్న ఖర్చును గుర్తించాలి. వేరే పార్టీల నాయకులు వారి స్వ ప్రయోజనం కోసం ఏవేవో చెప్పి ఉండొచ్చు.

కానీ మన కళ్ళ ఎదుట జరుగుతున్న మార్పులను పరిగణించి,వాటికి కారణం అయిన వారికి మీరంతా మద్దతుగా నిలవాలి. ఆభరణాలు,ఆస్తులు కాదు. చదువు ఒక్కటే అని రకమైన ప్రమాణాలు ఇవ్వగలుగుతుంది. అందుకు సీఎం జగన్ నేతృత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడూ మీకు తోడుగా ఉంటుంది. అలానే ఇవాళ ఇల్లు లేని వారికి ఓ గూడు దక్కించాం. వారి కలలను నెరవేర్చాం. అలానే గ్రామీణ ప్రాంతాల పేదలకు, పట్టణ ప్రాంతాల పేదలకు వైద్య సేవలు అందిస్తున్నాం. ఆదేశిక సూత్రాలు పాటిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఉన్నాం. కొన్ని దొంగల ముఠాలు రాష్ట్రాన్ని దోచుకు తిన్నారు. వారి మాటలను కానీ అసత్య ప్రచారాలు కానీ నమ్మవద్దు. పౌరులకు ఎన్ని ప్రయోజనాలు చేకూరాయో ఒక్కసారి నేరుగా వచ్చి చూడాలి.

ఎలాంటి లంచాలు లేని సమాజాన్ని సృష్టించాము. 14 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్నారు. ఏం సాధించారు ? ఇప్పుడు మళ్లీ ఒక్క అవకాశం ఇవ్వండి అని ఏ ముఖం పెట్టుకొని ఊళ్లల్లోకి వస్తున్నారు. ? అని నేను ప్రశ్నిస్తున్నాను. అధికారంలో ఉన్నంత కాలం చెరువు పనులు పేరు చెప్పి, రోడ్డు పనులు పేరు చెప్పి మీరంతా నిధులు గుంజుకున్నారు. మేము

ఈ నాలుగేళ్లలో ఎన్ని మార్పులు తీసుకువచ్చామో చెబుతాం..చంద్రబాబు టీడీపీ హయాంలో ఏం సాధించారో చెప్పగలరా.. ?

ఆ రోజు ఎన్నికల ముందు 6 వేల కోట్ల రూపాయలతో బాహుదా నది అనుసంధానం అని విపక్ష నేత చంద్రబాబు అన్నారు. కేవలం ఎలక్షన్ ఫండ్ కోసం చేసిన పని అది. నేరడి బ్యారేజీ విషయమై ఒడిశాతో ఉన్న వివాదాన్ని ముగించలేదు. అలానే వారితో మాట్లాడిన దాఖలాలు లేవు. నిమ్మడ గ్రామాల్లో కూడా వైఎస్సార్సీపీ కి ఓటు వేయని వారికి పథకాలు అందిస్తున్నాం. రాష్ట్రాన్ని చంద్రబాబు దోచుకు తిన్నారు. ప్రజలను మోసం చేసి తనవారికి చంద్రబాబు దోచిపెట్టారు. అమరావతి పేరుతో దోపిడీ జరిగింది. రానున్న కాలంలో దేశంలో మన రాష్ట్రం సీఎం జగన్ నేతృత్వంలో అగ్రగామిగా ఉండబోతోంది. 12 వేల 800 కోట్లు వెచ్చించి మరీ! పేద ప్రజల ఇంటి కోసం భూమి కొన్నాము. అచ్చెం నాయుడు చెప్పగలరా ఎక్కడైనా ఎకరా అయినా కొన్నాం అని చెప్పగలరా ?

అని మంత్రి ధర్మాన పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ నర్తు రామారావు, టెక్కలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ దువ్వాడ వాణి శ్రీనివాస్, మాజీ కేంద్రమంత్రి కిల్లి కృపారాణి తదితరులు పాల్గొన్నారు

# ముఖం మీద సన్నని వెంట్రుకలను తొలగించే ఎగ్ వైట్



చర్మ సంరక్షణ కోసం ఇంట్లో తీసుకొనే జాగ్రత్తలతో చాలా ప్రయోజనాలున్నాయి. సాధారణంగా తీసుకొనే ఆహార పానీయాలు ఆరోగ్యంగా ఉండేందుకు, చర్మ సంరక్షణకు సహకరిస్తుంది. ముఖంలో మొటిమలు రాకుండా కాపాడుతుంది. అయితే చర్మ సంరక్షణకు ఒక్క ఆహార పానీయాలతోటే సరిపోదు. ఆహార పానీయాలతోపాటు మరి కొన్ని ఇంటి చిట్కాలను కూడా పాటించినట్లైతే చర్మాన్ని మరింత మెరుగుపరచుకొని ఎప్పుడూ ఫ్రెష్‌గా కనపడ వచ్చు. అలాగే ముఖచర్మం కాంతివంతంగా కనబడే సమ యంలో ఏదో ఒక చిన్న లోపం తెలుస్తూనే ఉంటుంది. మొటిమలు లేకపోయినా దానికి సంబంధించిన నల్లమచ్చలు, ముఖ చర్మం నల్లగా ఉండటం, లేదా ముఖం తెల్లగా ఉన్నా ముఖం మీద సన్నని వెంట్రుకలు కనిపిస్తూ అంద విహీనంగా కనబడుతుంటాయి. మరి ఈ చిన్న చిన్న లోపాలను ఎలా సరిదిద్దుకోవాలో ముఖాన్ని ఎలా సున్నితంగా ఉండేట్లు చేయాలో చూద్దాం.

ముఖం సున్నితంగా.. కాంతివంతంగా, చర్మాన్ని బిగు తుగా ఉంచేందుకు గుడ్డు బాగా పనిచేస్తుంది. ఒక్కసారి గుడ్డును చర్మ సంరక్షణలో ఉపయోగించి, ఫలితమేంటో చూడండి. మరి గుడ్డును ఏవిధంగా ఉపయోగించాలో చూద్దాం. గుడ్డు తెల్లని సొనలో న్యూట్రియట్స్ అధికంగా కలిగి ఉండడంవల్ల చర్మం మెరుస్తుండేలా చేస్తుంది. గుడ్డుతో ఫేస్ ప్యాక్ ఎలా?

ఒక మిక్సింగ్ బౌల్ తీసుకుని అందులో గుడ్డులోని తెల్లసొన ఒక చెంచా, ఆలివ్ ఆయిల్ ఒక చెంచా, నిమ్మ రసం ఒక చెంచా వేసి బాగా మిక్స్‌చేసి ముఖానికి, గడ్డం క్రింద, మొత్తం మెడ మీద అప్లై చేయాలి. అరగంట పాటు అలాగే వదిలేస్తే చర్మం బిగుసుకుంటుంది. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. అంతే చర్మం తాజాగా ఉండటమే కాక, బిగుతుగా ఫ్రెష్‌గా కనబడు తుంది. ఈ ఫేస్ ప్యాక్ సాధారణ చర్మతత్వం కలవారి నుండి పొడి చర్మం వారికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. గుడ్డు సొనతో మరో అద్భుతమైన మార్పును తీసుకొచ్చే స్వభావం కలిగి ఉంది. అందమైన ముఖంలో చెవుల దగ్గర, చెంపలమీద, చిన్న గడ్డం మీద కంటికి కనిపించి, కనిపించని వెంట్రుకలు ఉంటాయి. అటువంటి వాటిని పూర్తిగా తొలగిస్తుంది. అందుకోసం ఒక మిక్సింగ్ బౌల్‌లో గుడ్డులోని తెల్లని సొన తీసుకొని, ఒక చెంచా పంచదార, అర చెంచా మొక్కజొన్న పిండి కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని ముఖంలో ఎక్కడెక్కడ సన్న వెంట్రుకలు ఉన్నాయో ఆ ప్రదేశంలో అప్లై చేసి అరగంట తర్వాత స్క్రబ్ చేసి తొలగించి ముఖాన్ని శుభ్రపరచుకుంటే అద్భుతమైన మార్పు కనిపిస్తుంది. దాంతో పాటు ముఖం సున్నితంగా, మృదువుగా కనిపిస్తుంది. ముఖం ప్రకాశవంతంగా కనబడేం దుకు ఇది ఒక ఎవర్ గ్రీన్ బ్యూటీ టిప్. దీన్ని పిల్లలు, పెద్దలు, టీనేజ్ అమ్మాయిలు అందరూ ఉపయోగించవచ్చు.




## పేగు క్యాన్సర్ రాకుండా ఉండాలంటే
# ఈ ఆహారాలు తినడం తప్పనిసరి



**పెద్ద** ప్రేగును ప్రక్షాళన (శుభ్రం) చేసుకోవడం చాలా ముఖ్యం. ఇది చర్మానికి కూడా మేలు చేస్తుంది. పెద్దప్రేగు శుభ్రపడటం వల్ల శరీరంలోని మలినాలు మరియు విషాలు శరీరం నుండి బయటకు ప్రవించబడుతుంది. దాంతో డిటాక్సిఫికేషన్ వల్ల చర్మం అందం పెరుగుతుంది. పెద్దప్రేగు సరిగా పనిచేయనట్లైతే మీరు మలబద్ధకం మరియు జీర్ణ మరియు పొట్టకు సంబంధించిన రోగాల భారీన పడేలా చేస్తుంది. కాబట్టి పెద్దపేగు సక్రమంగా పనిచేయాలన్నా.. మలబద్దకం మరియు జీర్ణ సమస్యలను నివారించాలన్నా ఫైబర్ రిచ్ ఫుడ్స్ బాగా సహాయపడుతాయి. వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి. పెద్ద పేగులో వచ్చే మలబద్ధకం వంటి చాలా సాధారణ సవుస్యలను మంచి ఆహారంతోనే నివారించవచ్చు. పురుషుల్లో లైంగిక సామర్థ్యంను పెంచే ఆహారాలు అంతేకాదు... ఇదే ఆహారంతో పెద్ద పేగుకు వచ్చే తీవ్రమైన సవుస్య అయిన క్యాన్సర్ లాంటి వాటినీ సవుర్థంగా నివారించవచ్చు. పెద్దపేగులో జీర్ణమైన ఆహారం తేలిగ్గా ముందుకు కదిలేందుకు ఉపయోగపడేది ఈ పీచు పదార్థాలే. పొట్టుతో ఉండే గోధుమ, ఓట్స్, మొక్క జొన్న, జొన్న, సజ్జ, రాగి వంటి తృణధాన్యాల్లో, రాజ్మా, శనగలు, పెసలు, సోయాబీన్ వంటి పప్పుధాన్యాల్లో (పల్సెస్), తొక్కతో పాటే తినదగ్గ తాజా పళ్లు, తాజా కూరగాయుల్లో ఈ పీచుపదార్థాలు ఎక్కువ. పెద్ద ప్రేగు, జీర్ణాశయంను శుభ్రం చేసే 10 ఉత్తమ హోం రెమెడీస్ వీటితో పాటు కొన్ని కోలన్ క్లీనింగ్ రిచ్ ఫుడ్స్ ను మీ రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవాలి.ఈ ఫుడ్స్ తో పాటు కొన్ని హోం రెమెడీస్ కూడా అనుసరించాలి. కోలన్ శుభ్రపరచడం వల్ల చిన్న ప్రేగులో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను ప్రోత్సహిస్తుంది . ఇది ఎనర్జీ ని అందిస్తుంది. కాబట్టి కోలన్ శుభ్రపరచాలనుకుంటే, డాక్టర్ ను సంప్రదించాలి. అంతకు ముందుగా మనం తినాల్సిన హెల్తీ కోలన్ క్లెన్సింగ్ ఫుడ్స్ ...



**గార్లిక్:** వెల్లుల్లి వాసన అంటే పడనివారు చాలా మందే ఉండవచ్చు. అయితే గుండె ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది, అంతే కాదు పెద్దప్రేగు ను శుభ్రపరచేటటువంటి ఆహారాల్లో ఇది ఒకటి.

**తృణధాన్యాలు:** వీటిలో లోక్యాలరీస్, లో కొలెస్ట్రా ల్ కలిగి మరియు సులభంగా జీర్ణ అవ్వడానికి సహాయపడే ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.

**గ్రీన్ టీ:** లివర్ ను డిటాక్స్ చేస్తుంది. కాబట్టి గ్రీన్ టీ ని తప్పని సరిగా త్రాగాలి. గ్రీన్ టీ బరువు తగ్గడానికి కూడా బాగా సహాయపడుతుంది.

**గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్:** గ్రీన్ లీఫీ వెజిటేబుల్స్ ఆకుకూరలు కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. (జీర్ణ కోశాన్ని) శుభ్రంగా ఉంచడానికి సహాయ పడతుంది.

**నిమ్మరసం:** సిట్రస్ పండ్లు, ముఖ్యంగా నిమ్మ కోలన్ (పెద్ద ప్రేగును)శుభ్రం చేయడానికి చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ప్రతి రోజూ ఉదయం ఒక గ్లాసు లెమన్ జ్యూస్ త్రాగడం వల్ల శరీరాన్ని డిటాక్స్ చేసి మరియు శుభ్రపరుస్తుంది. శరీరంలోని మలినాలను తొలగిస్తుంది.

**ఫ్లాక్స్ సీడ్స్:** ఫ్లాక్సీడ్స్ ల ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ యాంటీఆక్సిడెంట్స్ మరియు నేచురల్ ఫైబర్ అధికంగా ఉంటుంది.

అందువల్ల వీటిని రెగ్యులర్ డైట్ లో చేర్చుకోవడం ఒక ఉత్తమ మార్గం. ఫ్లాక్ సీడ్స్ నీటిని గ్రహించి కోలన్ ను విస్తృతపరుస్తుంది. దాంతో టాక్సిన్ మరియు మ్యూకస్‌ను శరీరం నుండి బయటకు నెట్టేస్తుంది. దాంతో పాటు, క్యాన్సర్, గుండె జబ్బులను మరియు డయాబెటిస్ ను నివారిస్తుంది.

**అవొకాడో:** అవొకాడోలో కూడా ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికం. ఇవి కోలన్ ను శుభ్రం చేస్తుంది. మరియు జీర్ణ సమస్యలను నిరోధిస్తుంది.

ఓమేగా 3 ఫ్యాటీ ఆయిల్స్ పెద్ద ప్రేగు గోడకు ఒక లూబ్రికెంట్ వలే పనిచేస్తుంది. అన్ని ఆహారపు అణువులను మరియు వ్యర్థాలను మరియు విషాలను బయటకు విసర్జింపబడుతుంది.

## పొట్ట ఉదర భాగంలో
# మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు

**పొట్ట** ఉదరం మసాజ్ ను పురాతన కాలం నుండి అనుసరిస్తున్నారు. ఇలా పొట్ట ఉదరంలో మాసజ్ చేయడం వల్ల మంచి ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది మరియు ఎల్లప్పుడు ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. మరియు ఇది నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది, ఒత్తిడి తగ్గిస్తుంది మరియు డైజెస్టివ్ ట్రాక్ జీవక్రియను మెరుగుపరుస్తురిది. బెల్లీ మసాజ్ వల్ల హార్డ్ వర్క్ చేయాల్సిన అవసరం ఉండదు. బెల్లీ మసాజ్ ను మీరు రెగ్యులర్ గా ప్రతి రోజూ చాలా సులభంగా మానసికంగా మరియు శారీరకంగా చేసుకోవచ్చు. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు పొట్ట ఉదరం మసాజ్ చేసుకోవడానికి ముందుగా వెల్లకిలా క్రింద మ్యాట్ మీద లేదా బెడ్ మీద పడుకోవాలి. తర్వాత పొట్ట ఉదరం భాగంలో దుస్తులు తొలగించడం వల్ల చేత్తో సున్నితమైన మసాజ్ చేసుకోవచ్చు.

ఇప్పుడు రెండు చేతులను మర్దన చేయాలి. 30 సెకండ్లు మర్దన చేయడం వల్ల చేతుల్లో వేడి పుడుతుంది. ఇప్పుడు, చేతి వేళ్ళను నావల్(బొడ్డు)మీద ఉంచి సున్నితంగా మసాజ్ చేసుకోవాలి. సర్క్యులర్ మోషన్ లో మర్దన చేయడం లేదా సున్నితంగా నావల్ చుట్టూ మసాజ్ చేయాలి. బాడీ మసాజ్ కు ఉపయోగించే 10 బెస్ట్ ఆయిల్స్ మూడు నిముషాల్లో 30 నుండి 40 సార్లు సర్క్యులర్ మోషన్ లో మర్దన చేయడం వల్ల మీరు గోరువెచ్చగా మరియు విశ్రాంతి పొందుతారు మరియు మనస్సు మీద ఏకాగ్రత పెరుగుతుంది. అంతే మీ అబ్డామినల్ మసాజ్ పూర్తి అయ్యింది. ఇలా 3 నిముషాల అబ్డామినల్ మసాజ్ ఒక వారం పాటు చేస్తుంటే చాలా రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొంద వచ్చు. మరి ఆ ప్రయోజనాలేంటో ఈ క్రింది లిస్ట్ ద్వారా తెలుసుకుందాం...

**వెయిట్ లాస్:** పొట్ట ఉదరం మసాజ్ చేయడం వల్ల కేవలం పొట్టఆరోగ్యానికి మాత్రమే కాదు, ఆరోగ్యం మొత్తం మీద మంచి ఫలితాన్ని సూచిస్తుంది. మెటబాలిక్ రేట్ పెరగడం మరియు మంచి జీర్ణక్రియ వేగవంతం అవ్వడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు . ఎవరైతే బరువు తగ్గించుకొనే క్రమంలో బాధపడుతు న్నారో.. వారికి ఇది ఒక ఎఫెక్టివ్ వెయిట్ లాస్ చిట్కా.

**పొట్ట ఉబ్బరం తగ్గిస్తుంది:** అజీర్ణం వల్ల పొట్ట ఉబ్బరం మరియు పొట్టలో గ్యాస్ ఏర్పడటం జరుగు తుంది.

ఈ ప్రాసెస్ లో అబ్డామినల్ మసాజ్ చాలా చక్కగా సహాయపడుతుంది. సరిగా జీర్ణం అవ్వడం వల్ల పొట్టలో గ్యాస్ చేరదు. మీ పొట్టలో గ్యాస్ చేరకుండా నివారిస్తుంది.

**ఉదరంలో నొప్పి:** పొట్ట ఉదరంలో మసాజ్ చేసు కోవడం వల్ల రక్తప్రసరణ బాగా జరిగి అన్ని రకాల పొట్ట సమస్యలను నివారిస్తుంది. మరియు ఇది పొట్ట ఉదరంలో నొప్పిని కూడా నివారిస్తుంది.

**గ్యాస్ట్రో ఇన్టెస్టినల్ హెల్త్:** రెగ్యులర్ గా టమ్మీ మాసజ్ చేయడం వల్ల గ్యాస్ట్రో ఇన్టెస్టినల్ హెల్త్ ను దీర్ఘంకాలంలో కాపాడుకోవచ్చు. దీర్ఘకాలంలో మలబద్ధకం మరియు కడుపు ఉబ్బరం సమస్యలుం డవు. మీ అబ్డామినల్ పెయిన్ ఉండదు.అబ్డామినల్ మసాజ్ వల్ల రక్తప్రసరణ జరుగుతుంది. మరియు ఆహారం పూర్తిగా జీర్ణం అయ్యేందుకు సహాయపడు తుంది.

**ఒత్తిడి మరియు ఆందోళన తగ్గిస్తుంది:** పొట్ట ఉదరంలో మసాజ్ చేయడం వల్ల పొట్ట ఉదరం ఆరో గ్యంగా ఉండుటకు సహాయపడుతుంది. మీ మనస్సు ను ప్రశాతం పరుస్తుంది.

మరియు విశ్రాంతి కలిగి స్తుంది. ఇది మానసికంగా విశ్రాంతి కలిగిస్తుంది. మరి యు ఒత్తిడి తగ్గిస్తుంది.

**స్లిమ్ గా మారవచ్చు:** పొట్ట ఉదరంలో మసాజ్ చేసుకోవడం వల్ల పొట్ట ఉదరంలో మరియు నడుము వద్ద కొవ్వును కరిగించుకోవచ్చు. మీకు కావల్సిన శరీర ఆకారంను పొందవచ్చు. పొట్ట ఉదరంలో మసాజ్ చేయడం వల్ల టమ్మీని టైట్ చేస్తుంది మరియు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

**అబ్డామినల్ మసాజ్ ను ఎప్పుడు చేయకూడదు:** ప్రెగ్నెన్సీ, గాల్ స్టోన్స్, కిడ్నీ స్టోన్స్, పునరుత్పత్తి అవయ వాల వాపు లేదా సమస్యలు, మరియు అల్సర్ మరి యు ఇంటర్నల్ బ్లీడింగ్ ఉన్నప్పుడు ఈ మసాజ్ ను చేయకూడదు.

**రుతుస్రావ లక్షణాలను మెరుగుపరుస్తుంది:** పొట్ట ఉదరంలో లవంగాలు, ల్యావెండర్, మరియు దాల్చిన చెక్క నూనెతో మసాజ్ చేయడం వల్ల, మెనుస్ట్రువల్ క్రాంప్స్ నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎవరైతే రుతుస్రావ సమయంలో ఉదరపొట్ట సమస్యలతో బాధపడుతుంటారో వారికి ఇది మసాజ్ చాలా ఎఫెక్టిగా పనిచేస్తుంది.

## 30 సంవత్సరాలు దాటిన పురుషులు...
# ఖచ్చితంగా చేయాల్సిన పనులు



**ఒక** మనిషి 18-20 సంవత్సరాల మధ్య చాలా బలంగా, శక్తివంతంగా ఉంటాడని అనేక సర్వేలు చెప్తున్నాయి! ఆ తరువాత, చురుకైన జీవనశైలి లేకపోతే క్రమంగా అతను తన బలాన్ని, గట్టి పటిమను కోల్పోతాడు. అందువల్ల, పురుషులు ఎల్లపుడూ ఆరోగ్య చిట్కాలను వ్యయమ చిట్కాలతో ప్రారంభించాలి. వయసు పెరగడం వాళ్ళ కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. బ్లెడ్ ప్రేసర్, మధుమేహం, ఊబకాయం సమస్యలు, పడకగది వైఫల్యాలు, నపుంసకత్వం, ఒత్తిడి వంటి రుగ్మతలు.

**30ఏళ్ళ తర్వాత మగవారు చేయకూడని 9 ఖచ్చితమైన పనులు** అవును, పురుషుల ఆరోగ్య చిట్కాలు సాధారణంగా వ్యాయామం మీద ఆధారపడి ఉన్నాయి, ఎందుకంటే కొన్ని దశాబ్దాలుగా యువత నుండి ఇవి విస్తరించి వస్తూ ఉన్నాయి కాబట్టి వాటిమీద నమ్మకం. కొలెస్ట్రాల్‌ను తగ్గించు కోవడానికి సహజమార్గాలు... ఆరోగ్యవం తమైన జీవితం కోసం, మంచి ఆహరం, సరైన వ్యాయామం అవసరం. పురుషులు 30 సంవత్సరాలు దాటిన తరువాత వారి సహజ టేస్టోస్తేరాన్ స్థాయిలను కోల్పోతారని గుర్తుం చుకోండి.

**పరీక్షించుకోండి** రక్తపోటు తక్కువగా ఉండేట్టు ప్రయత్నించండి. మీకు బ్లెడ్ ప్రేసర్ సాధారణంగా ఉన్నప్పటికీ, అది పెరగకుండా, ఆరోగ్యంగా ఉండడానికి మీ వైద్యుడిని సలహాలు అడగండి.

**కొద్దిగా ఫైబర్ ని తీసుకోండి** మీ ఉదయపు అల్పాహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండే ధాన్యాలు లేదా పచ్చి కూరగాయలు ఉండేట్లు చూసుకోండి. ఈ ఆహరం అనేక ఆరోగ్య సమస్యలను నిర్మూలిస్తుంది.

**మీ వెన్నుపూస మీద శ్రద్ధ పెట్టండి** ఊబకాయం ఉన్నవాళ్ళకు మాత్రమే వెన్నునొప్పి వస్తుందని అనుకోకండి. ఇది ఎవరికైనా, ఏ సమయంలోనైనా రావచ్చు. వెన్నునొప్పితో మీ జీవితాన్ని నరకం చేసుకోవద్దు, దాన్ని బలంగా ఉంచుకోండి.

**శృంగారాన్ని ఆస్వాదించండి** ప్రేమ, శృంగారం లేని జీవితం నెమ్మదిగా ఒత్తిడికి దారితీస్తుంది. ప్రేమతో కూడిన జీవితం గొప్పదని నిర్ధారిం చుకోండి.

**బరువు పై దృష్టి ఉంచండి** మీరు 30 సంవత్సరాల వయసు దాటినపుడు, మీ జీవక్రియలో కొద్దిగా వేగం తగ్గుతుంది. దీనివల్ల మీరు రోజు కంటే కొంచెం తక్కువ తిన్నప్పటికీ బరువు పెరుగుతారు.

**క్యాలరీలు కరగడానికి మార్గాలను వెతకండి** మెట్లు ఎక్కడం. పనిమీద కృషిచేయండి. ఒక కొత్త పంధాలో క్యాలరీలను కరిగించడానికి ఇలాంటి అనేక మార్గాలను ఆలోచించండి. ఇది మీరు బరువు పెరగకుండా కాపాడుతుంది.

**మీ ఇష్టాలను వదిలేయండి** పొగత్రాగడం, మద్యం సేవించడం మీకు అపారమైన ఆనందాన్ని కలిగించినప్పటికీ 30 సంవత్సరాల వయసు దాటిన తరువాత మీ ఆరోగ్యం కోసం వాటిని మానేయడం మంచిది.

**మీ గుండెను రక్షించుకోండి** చురుకైన జీవితం, కొవ్వులేని ఆహరం తీసుకోవడం ప్రధానాంశాలు. గుండె ఆరోగ్యంగా ఉండడానికి ఇలాంటి నియమాలను పాటించండి.

# వెంట్రుకలు ఎందుకు తెల్లబడతాయి?

**అ**మ్మానాన్నల జుట్టూ, మన జుట్టూ నల్లగా, ఒత్తుగా, నిగనిగలాడుతూ ఉంటాయి. కాని నాయనమ్మ, అమ్మ మ్మలు, తాతయ్యల జుట్టు మాత్రం తెల్లగా మెరిసి పోతూ ఉంటుంది. పిల్లలకు మాత్రం నల్లగా ఉండి, ముసలివాళ్లకు మాత్రం జుట్టు తెల్లగా ఉండేందుకు కారణమేంటో తెలుసా.

మన వెంట్రుకలు నల్లగా, ఆకర్ష ణీయంగా కనిపించేందుకు ఆయా వ్యక్తుల శరీరంలోని మెలనోసైట్ల కణాలు సహాయం చేస్తుంటాయి. వయసు పెరిగేకొద్దీ ఈ కణాల పని సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. తద్వారా ఫోలికల్స్ నుండి బయటికి వచ్చే వెంట్రుకలకు తక్కువ మోతాదులో సంబంధించిన రసాయనాన్ని అందజేస్తుంది. కాబట్టి వెంట్రుకలు నల్లగా కాకుండా గోధుమరంగులో వస్తాయి. క్రమేణా మెలనోసైట్ల పని పూర్తిగా తగ్గిపోతుంది. ఇలాంటి సందర్భాల్లో వెంట్రుకలు వాటి సహజసిద్ధమైన ప్రొటీన్ రంగులకి అంటే తెలుపు రంగులకి వస్తాయి.

# ఓటరు జాబితా క్రమబద్ధీకరణ ఖచ్చితత్వంతో ఉండాలి

## జిల్లా కలెక్టర్ డా ఏ.మల్లికార్జున.,



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జిల్లాలో ఓటర్ జాబితా తయారిలో ఎటువంటి తప్పిదాలకు అవకాశం లేకుండా ఖచ్చితత్వంతో కూడిన ఓటరు జాబితా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున ఇంటింటి ఓటరు సర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ముందుగా విశాఖ ఉత్తర శాసన సభ నియోజక వర్గం లోని స్థానిక శ్రీకన్యా థియేటర్ దగ్గర 128వ పోలింగ్ స్టేషన్ పరిధిలో ఇంటింటి ఓటరు సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేసి అక్కడి ప్రజలతో సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విశాఖ దక్షణ నియోజక వర్గం పరిధిలో 33వ వార్డు అల్లిపురం, నీలమ్మ వేప చెట్టు దరి 63వ నెంబరు పోలింగ్ స్టేషన్ పరిదిలో ఇంటింటి ఓటరు సర్వే గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా అచ్చిబాబు అనే ఓటు హక్కు దారుడు మరణించిన విషయాన్ని నోటీసు ద్వారా కుటుంబ సభ్యులకు తెలియజేసి ఓటరు జాబితానుండి తొలగించిన విషయమై జిల్లా కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఎస్డీసీ వెంకటేశ్వరరావు, జోనల్ కమిషనర్ శివప్రసాద్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో పండగ వాతావరణం



సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** ఓనమ్‌తో పాటు శ్రావణ మాసం, శ్రీకృష్ణజన్మాష్టమి తదితర పండుగుల ప్రారంభంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ రాష్ట్రాల విద్యార్థులు ఆయా పండుగలను ఘనంగా నిర్వహిస్తున్నారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో సోమవారం సంప్రదాయ వేషధారణలో విద్యార్థులు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. సంస్కృతి కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో అక్షయపాత్ర సంస్థతో కలిసి శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకను నిర్వహించారు. అక్షయ పాత్ర జనరల్ మేనేజర్ అంబరీస్ ప్రభు, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ అమిత్‌భద్ర కల్చరల్ క్లబ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ షేక్ షంషుద్దీన్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

మహాభారతంలో అర్జునుడికి గీతోపదేశం చేసిన శ్రీకృష్ణుని తత్వాన్ని ప్రతిఒక్కరు లోతుగా అర్ధంచేసుకోవాలని సూచించారు. వక్తిత్వ వికాసం, పరోపకారంతో జీవించడం, మానవ ధర్మం, లక్ష్యాన్ని చేరడానికి అంకిత భావంతో చేయాల్సిన కృషి, జయాపజయాలను సమానంగా స్వీకరించడం గూర్చి శ్రీకృష్ణుడు తెలియజెప్పాడని పేర్కొన్నారు. గీతోపదేశం నుంచి మేనేజ్‌మెంట్ సూత్రాలను గ్రహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి బహుమతులు అందించారు.

# కాలుష్య నియంత్రణపై అవగాహన




విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా లీగల్ సెల్ అథారిటీ, జివిఎంసి సంయుక్తంగా సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ, నిషేధిత ప్లాస్టిక్ నిర్మూలనపై జివిఎంసి అధికారులు, ఎన్జిఓస్, వీధి వ్యాపారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా విశాఖ నగరాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దడానికి, ప్లాస్టిక్ నియంత్రణపై వక్తలు చర్చించారు.

ఈ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ ప్రతినిధి ఎం వెంకటశేషమ్మ, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజినీర్లు నాగిరెడ్డి, రామచంద్ర మూర్తి, శీనివాస్, ఆంధ్ర యూనివర్శిటీ పర్యావరణ విభాగం ప్రొఫెసర్ ఉదయభాస్కర రెడ్డి, జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ, స్నీపర్ పార్కుల ఆధునీకరణ పనులు పరిశీలించిన కమిషనర్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** నగరంలో చేపడుతున్న పార్కుల ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తీ చేసి ప్రజలకు అందుబాటులోనికి తేవాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటన లో భాగంగా జోన్ 3 పరిధిలోని శివాజీ పార్కు, సీతమ్మధార స్నీపర్స్ పార్కుల ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శివాజీ పార్కులో చేపడుతున్న ఆధునీకరణ పనులలో వాటర్ ఫౌంటైన్, పెయింటింగ్, లైటింగ్, పచ్చదనం పెంపొందించడం సందర్శకులు కూర్చునే బల్లలు, తాగు నీరు, మరుగుదోడ్డు, క్యాంటీన్ మొదలైన పనులు ఈ నెల చివరి నాటికి పూర్తీ చేసి ప్రజలకు అందుబాటు లోనికి తీసుకొని రావాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను, కాంట్రాక్టరుని ఆదేశించారు. వాకర్స్ అసోషియేషన్ సభ్యులు పార్కులో పారిశుధ్యం సరిగా నిర్వహించడం లేదని, తాగునీరు, వాకింగ్ ట్రాక్ సరిగా లేవని కమిషనర్ దృష్టికి తీసుకు రాగా ఆధునీకరణ పనులు చేపడుతున్నామని, పూర్తిఅయిన వెంటనే మీరు చెప్పిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. తదుపరి సీతమ్మధారలోని స్నీపార్ పార్కు ను సందర్శించి, అక్కడ చేపడుతున్న ఆధునీకరణ పనులను పరిశీలించి, పార్కులో విద్యుత్తో వైర్లు వేలాడుతున్నందున వాటిని క్రమబద్ధీకరించాలని, లైటింగ్, వాకింగ్ ట్రాక్, పచ్చదనం, పెయింటింగ్ మొదలైన ఆధునీకరణ పనులు ఈ నెల 9వ తేది శనివారం నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తీసుకు రావాలని ఇంజినీరింగ్ అధికారులను, సంబంధిత కాంట్రాక్టరు ను ఆదేశించారు. ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజినీరు శ్యాంసన్ రాజు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, కార్యనిర్వాహక ఇంజినీర్ శ్రీనివాసరావు, డిఇ, ఎఇ సంబంధిత కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వారంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది


## ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్




ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆక్వారంగం శరవేగంగా అభివృద్ధి సాధిస్తున్న రంగాలలో ఒకటిగా నిలుస్తోందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ - అవంతి ఆక్వాకల్చర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆద్వర్యంలో నిర్వహించిన 'ష్రింప్ ఫార్మింగ్ అండ్ బెటర్ మేనేజ్‌మెంట్ ప్రాక్టీసెస్' అంశంపై నిర్వహిస్తున్న 30 రోజుల నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ దేశానికి విదేశీ మారకాన్ని తీసుకువస్తున్న రంగాలలో ఆక్వారంగం ఒకటన్నారు. అదే సమయంలో ఈ రంగాన్ని అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని, నాణ్యతను నిలుపుకోవడం, విత్తనం నుంచి పెంపకం, ఆహారం వంటివి ఎంతో జాగ్రతలతో నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రంగానికి నిపుణులైన మానవ వనరులు పెద్దసంఖ్యలో అవసరం ఉందన్నారు. మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగాధిపతి ఆచార్య పి.జానకీరాం మాట్లాడుతూ శిక్షణకు హాజరవుతున్న వారికి ప్రత్యక్ష శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. ఏయూతో అవంతి ఫౌండేషన్ చేసుకున్న ఎంఓయూలో భాగంగా ప్రపంచ స్థాయి మౌలిక వసతులను కల్పించి శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఏయూ-అవంతి ఏఎస్‌డిసి డైరెక్టర్ డాక్టర్ ఏ.కె రెడ్డి మాట్లాడుతూ అవంతి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ అల్లూరి ఇంద్రకుమార్ ఆలోచనలకు ప్రతిరూపంగా నైపుణ్య శిక్షణ కేంద్రం నిలుస్తుందన్నారు. ఏయూ-అవంతి ఏఎస్‌డిసి అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ కె.ఫని ప్రకాష్ మాట్లాడుతూ ఈ కేంద్రం నుంచి 16వ నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. 20 మంది బిఎఫ్ఎస్‌సి, ఎంఎస్సీ, బిఎస్సీ విద్యార్హత కలిగిన వారు తమిళనాడు, పశ్చిమబెంగాల్, గుజరాత్, ఏపి నుంచి శిక్షణకు హాజరవుతున్నార్నారు. శిక్షణలో భాగంగా 13 రోజులు థియరీ, 17 రోజులు ప్రాక్టికల్ శిక్షణ అందించడం జరుగుతుందన్నారు.

కార్యక్రమంలో ఆచార్య కె.రమేష్ బాబు, డాక్టర్ రామచంద్ర గణేష్, డాక్టర్ డి.సునీల్ కుమార్, సిహెచ్ బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్తవ్యం పరిసమాప్తం.. నిద్రాణంలోకి ల్యాండర్..



ప్రపంచంలోకి మొన్నటివరకు ఏ దేశం అడుగుపెట్టని చంద్రుడి దక్షిణ భాగంలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ పంపించిన చంద్రయాన్-3 విజయవంతంగా దిగి చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. ఇలా జాబిల్లిపై అడుగుపెట్టిన ల్యాండర్, రోవర్‌లు.. రెండు వారాలపాటు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాయి. ఈ క్రమంలో రెండు రోజుల క్రితమే రోవర్ నిద్రాణ స్థితిలోకి వెళ్లగా.. తాజాగా ల్యాండర్ కూడా అందుకు సిద్ధమైంది. ఈ రోజు ల్యాండర్ విక్రమ్ స్లీప్ మోడ్‌లోకి వెళ్లనుందని ఇస్రో ప్రకటించింది. అంతకుముందు జరిపిన హాప్ ఎక్స్‌పరిమెంట్ అనంతరం కొత్త ప్రదేశంలోనూ అందులోని పేలోడ్‌లు పనిచేసినట్లు తెలిపింది.

'భారత కాలమాన ప్రకారం.. 8 గంటల ప్రాంతంలో విక్రమ్ ల్యాండర్ స్లీప్ మోడ్‌లోకి వెళ్తుంది. అంతకుముందు జరిపిన ప్రయోగం తర్వాత.. కొత్త ప్రదేశంలోనూ అందులోని రాంభా, చాస్టే, ఐఎల్ఎస్ఏ పేలోడ్‌లు పనిచేశాయి. వాటి సమాచారం భూమికి చేరింది. పేలోడ్‌లన్నీ ప్రస్తుతం స్విచ్ ఆఫ్ అయ్యాయి. ల్యాండర్ రిసీవర్లు మాత్రం ఆన్‌లోనే ఉన్నాయి. సౌరశక్తి తగ్గి బ్యాటరీ ఖాళీ అయిన తర్వాత ప్రజ్ఞాన్ పక్కనే విక్రమ్ కూడా నిద్రాణ స్థితిలోకి వెళ్లిపోతుంది. సెప్టెంబర్ 22న మళ్లీ తిరిగి అవి మేలుకుంటాయని ఆశిస్తున్నాం' అని ఇస్రో వెల్లడించింది. ఇక హాప్ ఎక్స్‌పరిమెంట్ జరిగే ముందు, ఆ తర్వాత ల్యాండర్ స్థితికి సంబంధించిన ఫొటోలనూ ఇస్రో పోస్టు చేసింది.

ఇదిలాఉంటే, చంద్రుడి దక్షిణ ధ్రువంపై పరిశోధనల కోసం జులై 14న ఇస్రో చంద్రయాన్-3ని ప్రయోగించింది. అనంతరం 40 రోజులపైగా ప్రయాణం చేసిన చంద్రయాన్.. ఆగస్టు 23న జాబిల్లిపై విజయవంతంగా దిగింది. అనంతరం శాస్త్రవేత్తలు నిర్దేశించిన విధంగా పనిచేసిన ల్యాండర్, రోవర్‌లు అక్కడ పరిశోధనలు చేపట్టాయి. వాటికి సంబంధించిన కీలక సమాచారాన్ని ఎప్పటికప్పుడు భూమికి చేరవేశాయి.

సోలార్ ప్యానెల్‌ల ద్వారా శక్తి పొందే విక్రమ్, ప్రజ్ఞాన్‌ల జీవితకాలం 14 రోజులే. చంద్రుడిపై సూర్యరశ్మి ఉన్నంతసేపే ఈ వ్యవస్థలన్నీ సక్రమంగా పనిచేసేలా శాస్త్రవేత్తలు వీటిని రూపొందించారు. సూర్యాస్త మయం సమయంలో చంద్రుడి దక్షిణ ధ్రువంలో ఉష్ణోగ్రతలు మైనస్ 180 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతాయి. అలాంటి పరిస్థితుల్లో ల్యాండర్, రోవర్ వ్యవస్థలు మనుగడ సాగించడం సాధ్యం కాదు. 14 రోజుల తర్వాత మళ్లీ అక్కడ సూర్యోదయం అవుతుంది. ఆ సమయంలో ల్యాండర్, రోవర్‌లపై సూర్యరశ్మి పడి, మళ్లీ అవి పనిచేసే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. అందుకే సూర్యకాంతిని అందుకునేలా రోవర్ ఫలకం దృక్కోణాన్ని మార్చారు. సెప్టెంబర్ 22న వచ్చే సూర్యోదయంతో ఒకవేళ అవి పనిచేస్తే మాత్రం అదనపు ప్రయోజనమేనని భారత శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. లేదంటే.. చంద్రుడిపై అవి ఎప్పటికీ అలాగే ఉండిపోతాయి.

# క్రికెటర్ అంటే చాలా ఇష్టం : ప్రజ్ఞానంద



ఇంటర్నెట్ డెస్క్: చెస్ ప్రపంచకప్ లో రన్నరప్‌గా నిలిచిన భారత యువ సంచలనం, గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద తాజాగా మీడియాతో ముచ్చటించాడు. ఈ సందర్భంగా ఇటీవల ప్రధాని మోదీ ని కలిసినప్పటి సంగతులను చెప్పాడు. ప్రధానితో తాను కేవలం చెస్ గురించి మాత్రమే మాట్లాడలేదని, అనేక విషయాల గురించి తాము చర్చించుకున్నామని అన్నాడు. అంతేగాక, తనకు ఇష్టమైన క్రికెటర్ ఎవరో కూడా చెప్పాడు.

ఫిడె ప్రపంచకప్ లో అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న ప్రజ్ఞానంద గతవారం తన తల్లిదండ్రులు రమేశ్ బాబు, నాగలక్ష్మిలతో కలిసి దిల్లీలో ప్రధానిని కలిశాడు. ఆ సమయంలో ప్రధాని తనను అనేక విషయాల గురించి అడిగారని ప్రజ్ఞానంద తాజాగా మీడియాకు చెప్పాడు. "ప్రధాని మోదీని కలిసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఆయనతో మాట్లాడుతున్నప్పుడు కాస్త కంగారుగా అనిపించినా.. ప్రధాని నాతో చాలా సాధారణంగా ఉన్నారు. నా శిక్షణ, మా నాన్న ఉద్యోగం తదితర విషయాల గురించి అడిగారు. కొన్ని సలహాలు కూడా ఇచ్చారు. నాకు అండగా నిలిచినందుకు ప్రధానికి కృతజ్ఞతలు" అని ప్రజ్ఞానంద తెలిపాడు.

ఇక చెస్‌తో పాటు తాను క్రికెట్‌ను కూడా ఫాలో అవుతానని ప్రజ్ఞానంద చెప్పాడు. తనకు టీమ్‌ఇండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అంటే చాలా ఇష్టమని తెలిపాడు. ఇక, ఫిట్‌నెస్ గోల్స్, ఆహార అలవాట్లను కూడా పంచుకున్నాడు. "ఆటపై ఏకాగ్రతను పెంచుకోవడం కోసం యోగా, ధ్యానం చేస్తాను. గేమ్ ఆడటానికి వెళ్లేముందు భారతీయ ఆహారం తీసుకునేందుకే ఇష్టపడతా. నాకు మన వంటలే ఇష్టం. ముఖ్యంగా అమ్మ చేసిన ఇంటి భోజనాన్ని ఎక్కువగా ఇష్టపడతా" అని ప్రజ్ఞానంద చెప్పాడు.

## తండ్రైన బుమ్రా.. ఇన్‌స్టాలో ఫొటో షేర్ చేసిన క్రికెటర్

టీమ్‌ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తండ్రయ్యాడు. ఆయన భార్య సంజనా గణేశన్ సోమవారం పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ ఆనందకర విషయాన్ని బుమ్రా సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటూ ఓ ఫొటో షేర్ చేశాడు. "మా చిన్న కుటుంబం పెరిగింది. మా హృదయాలు సంతోషంతో నిండిపోయాయి. ఈ రోజు ఉదయం మా చిన్నారి అంగద్ జస్ప్రీత్ బుమ్రాను ఈ ప్రపంచంలోకి ఆహ్వానించాం. ఇప్పుడు మా ఆనందానికి అవధుల్లేవు. తల్లిదండ్రులుగా మా జీవితాల్లో ప్రారంభమైన ఈ కొత్త అధ్యాయాన్ని ప్రతిక్షణం ఆస్వాదించేందుకు ఎదురుచూస్తున్నాం" అని బుమ్రాఇన్‌స్టాలో రాసుకొచ్చాడు. ఈ సందర్భంగా బుమ్రా దంపతులు చిన్నారి చేతిని పట్టుకున్న ఫొటోను పంచుకున్నాడు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com